ఆంధ్రజ్యోతి

andhrajyothy.com

మంగళవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 31.6 । కనిష్ఠం 20.9



కామారెడ్డి
జిల్లా వార్తలు

5

బుధవారం 16 జూలై 2025

గంజాయితోనే ఆరోగ్య సమస్యలు

కామారెడ్డి టౌన్, జూలై 15(ఆంధ్రజ్యోతి): గంజాయిని తీసుకోవడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని ఎక్సైజ్ సూపరింటెండెంట్ హనుమంత్‌రావు అన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో పలువురికి గంజాయి తీసుకోవడం వల్ల కలిగే నష్టాలు, నమోదై కేసులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 10న కామారెడ్డి ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ అధికారులు ఒక గంజాయి విక్రేతను పట్టుకుని విచారణ జరుపగా 31 మంది యువకుల పేర్లు వెల్లడించాడని వారితో పాటు తల్లిదండ్రులను పిలిపించి సైక్రియాటిస్ట్ రమణతో కౌన్సెలింగ్ ఇప్పించామని తెలిపారు.

సమన్వయంతోనే.. అభివృద్ధి పథం



- రాజకీయాలకు అతీతంగా ముందుకు సాగుదాం
- ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేయాలి
- ఇందిరమ్మ ఇళ్ల పనుల్లో వేగం పెంచాలి
- నిర్మాణానికి ఉచితంగా ఇసుక ఇచ్చే విధంగా చూడండి
- అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణాలపై దృష్టి సారించాలి
- త్వరలో ఆయాల పోస్టులను భర్తీ చేస్తాం
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క



కార్యక్రమంలో పాల్గొన్న పోచారం, షబ్బీర్‌అలీ, సురేష్ షెట్కార్, లక్ష్మీకాంత్‌రావు, మదన్‌మోహన్‌రావు

కామారెడ్డి/ కామారెడ్డి టౌన్, జూలై 15(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరూ సమన్వయంగా పని చేస్తూ జిల్లాను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, జిల్లా ఇన్‌చార్జ్ ధనసరి సీతక్క పిలుపునిచ్చారు. రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను ప్రజాప్రతినిధులు ప్రజలకు చేరేలా చూడాలని కోరారు. కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ హాల్‌లో పంచాయతీ, వైద్యఆరోగ్యశాఖ, గృహ నిర్మాణశాఖ, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్, శిశు సంక్షేమశాఖల పనితీరుపై మంత్రి సుదీర్ఘంగా సమీక్షించారు. మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మైనార్టీ బాలికల పాఠశాలలో వనమహోత్సవం సందర్భంగా మొక్కను నాటారు. అనంతరం కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేయాలని, ఈ మూడు నెలలు తాగునీటి, శానిటేషన్, వైద్యశాఖలు హైఅలర్ట్‌లో ఉండాలని అన్నారు. ప్రతీ నియోజకవర్గానికి శాఖల వారీగా గ్రూప్‌లు ఏర్పాటు చేసి పనులు వేగవంతంగా జరిగేలా చూడాలని తెలిపారు. సమస్యలు జఠిలం కాకముందే ముందస్తుగా స్పందించాలని అన్నారు. గ్రామ పంచాయతీలకు సంబంధించి పంచాయతీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రజల ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని ఫాగింగ్, బ్లీచింగ్ పౌడర్ వినియోగంలాంటివి చేపట్టాలని అన్నారు. 24 గంటలు అలర్ట్‌గా ఉంటూ శుభ్రత, నీటి కలుషితం కాకుండా చూడాలని తెలిపారు. జిల్లాలో లాంగ్ స్టాండింగ్‌లో ఉన్న పంచాయతీ కార్యదర్శులను కలెక్టర్ ఆధ్వర్యంలో బదిలీ చేసుకోవచ్చని తెలిపారు.

ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దు..

గృహ నిర్మాణ, వైద్య ఆరోగ్య శాఖల పనితీరుపై మంత్రి సీతక్క అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రధానంగా ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై దృష్టి సారించారు. ఇళ్ల నిర్మాణాల్లో ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని పేదలకు ఇళ్లు కట్టించకపోతే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని అన్నారు. గృహ నిర్మాణశాఖ పనితీరు బాగాలేదని, మరింత పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇళ్ల మంజూరు అయిన వివిధ స్థాయిలో పనుల్లో పురోగతి కనిపించడం లేదని అన్నారు. మంజూరైన ఇళ్లనే మొద లు పెట్టడంలేదని, ఇంకా కొత్తవి ఎందుకని మిగిలిన ఇళ్లను మంజూరు చేయరని అన్నారు. దీనిపై కలెక్టర్ ఆధ్వర్యంలో ఐదారు రోజుల పాటు స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించాలని అన్నారు. అసలు ఎందుకు ఇంటి నిర్మాణం ఎందుకు వేగిరం కావడం లేదో తెలుసుకోవాలని అన్నారు. ఆర్థికపరమైన ఇబ్బందులు ఉంటే మహిళా సంఘాల నుంచి ఇప్పిం చాలని అన్నారు. ఎంపీడీవోలతో కలిసి ప్రతిరోజూ ఒక మండలాన్ని పరిశీలించి ప్రోగ్రెస్ తీసుకోవాలని తెలిపారు. ప్రతీ మండలంలో ఇసుక ఎక్కడెక్కడ ఉందనేది అప్‌డేట్ చేయాలని సూచించారు. ఇసుక రవాణాకు ట్రాక్టర్ చార్జీలు లబ్ధిదారులకు భారం కాకుండా అధికారులు ఫిక్స్ చేయాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తంగా ఉండాలని, వైద్యాధికారులు, సిబ్బంది సమయాన్ని పాటించాలని అన్నారు.

క్లస్టర్‌లుగా విభజించి సేవలందించాలి

ఆరోగ్యశాఖకు సంబంధించి స్థానిక సంస్థలతో సమన్వయం చేసుకుంటూ ఉదయమే గ్రామీణ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించాలని

(మిగతా 8వ పేజీలో)

మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

కామారెడ్డి టౌన్, జూలై 15(ఆంధ్రజ్యోతి): మహిళా శక్తి చాలా గొప్పదని, మహిళలను కోటీశ్వరులను చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో వెల్మ ఫంక్షన్‌హాల్‌లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీతో కలిసి మహిళ శక్తి సంబరాల్లో పాల్గొన్నారు. మహిళ సమాఖ్యకు బ్యాంకు లింకేజీ రుణం రూ.20 కోట్ల 56 లక్షల చెక్కును, కామారెడ్డి నియోజకవర్గంలోని మహిళ సంఘాలకు రూ.5 కోట్ల 28 లక్షలు వడ్డీ రాయితీ చెక్కును, లోన్ బీమా కింద రూ.22లక్షల చెక్కును, ప్రమాద బీమా కింద ముగ్గురు సభ్యుల కుటుంబాలకు రూ.10లక్షల చొప్పున 30 లక్షలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలను అభివృద్ధిలో భాగస్వామ్యులను చేయాలని మహిళలు అభివృద్ధి చెందినప్పుడే సమాజం అభివృద్ధి చెందినదిగా భావించవచ్చన్నారు. బీఆర్ అంబేద్కర్ చెప్పిన విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. ఉక్కు మహిళ ఇందిరా పేరుతో ఇందిరా మహిళ శక్తి పథకానికి ఆ పేరు పెట్టారని అన్నారు. మహిళలు ఆర్థిక అభివృద్ధి చెందేందుకు రూ.28 వేల కోట్ల వడ్డీ లేని

(మిగతా 8వ పేజీలో)

కాలభైరవ స్వామికి సింధూర పూజలు



కాలభైరవ స్వామిని అలంకరించిన దృశ్యం

రామారెడ్డి, జూలై 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాల భైరవ స్వామి ఆలయంలో ప్రత్యేక సింధూర పూజలు నిర్వహించారు. మంగళవారం ప్రియమైన రోజు కావడంతో అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఆలయ గర్భగుడిలో ఆలయ పురోహితులు శ్రీనివాస్ శర్మ మంత్రోచ్చారణలతో సంతతదారాభిషేకం, క్షీరాభిషేకం, సింధూర, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల పుష్పాలతో దేవున్ని అందంగా అలంకరించారు. కామారెడ్డి జిల్లాతో పాటు రాష్ట్ర రాజధాని హైదరాబాద్, నిజామాబాద్, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, మెదక్, సిద్దిపేట, జగిత్యాల తదితర జిల్లాల భక్తులు అధిక సంఖ్యలో హాజరైన మొక్కులు చెల్లించుకున్నారు. శనేశ్వర ఆలయం, నాగ దేవతకు, నవ గ్రహాల దేవుళ్ల విగ్రహాలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు రూ.6,565 దండ రూపంలో దేవునిపై వేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ప్రత్యేక క్యూలైన్ ద్వారా దేవున్ని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బుర్ల ప్రభురాంచంద్రం గుప్తా, తహసీల్దార్ ఉమలత, ఎస్సై లావణ్య, ఆలయ మాజీ చైర్మెన్‌లు దోమకొండ శ్రీనివాస్ గుప్తా, గంజి సతీష్ గుప్తా, అధికారులు, రాజకీయ నాయకులు, వ్యాపా రులు, వైద్యులు, ఆలయ జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, సిబ్బంది నాగరాజు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న అనితారామచంద్రన్

దేశంలోనే అత్యధికంగా
అంగన్‌వాడీ టీచర్లకు జీతం అందిస్తున్నాం

- రాష్ట్ర మహిళా శిశు అభివృద్ధి శాఖ కమిషనర్ అనితారామచంద్రన్

కామారెడ్డి టౌన్, జూలై 15(ఆంధ్రజ్యోతి): దేశంలోనే అత్యధికంగా అంగన్‌వాడీ టీచర్లకు రూ.13,600 జీతం అందిస్తున్నామని రాష్ట్ర మహిళ శిశు అభివృద్ధి శాఖ కమిషనర్ అనితారామచంద్రన్ అన్నారు. మంగళవారం ఐసీడీఎస్ అధికారులతో సమావేశం నిర్వహించడంతో పాటు బాలసదనం భవనం నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్ల అర్హత ఇంటర్మీడియట్‌గా ప్రభుత్వం మార్చిందని తెలిపారు. వాలంటరి రిటైర్మెంట్ కింద రూ.2లక్షలు ఇవ్వబోతుందని, 1 నెల వేసవి సెలవులు మంజూరు చేసిందని తెలిపారు. అంగన్‌వాడీ చిన్నారులకు 2 సెట్ల యూనిఫాం ఇవ్వబోతుందని దివ్యాంగులకు ఉపకరణాలు అందించేందుకు జిల్లాలో ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. బాలసదనం భవనం రూ.1కోటితో నిర్మాణం జరుగుతుందని తెలిపారు. పనులను నాణ్యతతో చేపట్టాలే చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ ప్రమీల, డీసీపీఓ స్రవంతి, బాలసదనం సూపర్‌వైజర్ సంగమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



దుర్కి వైకుంఠధామంలో చెత్తను తొలగిస్తున్న దృశ్యం

వైకుంఠధామంలో చెత్త తొలగింపు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

నసురుల్లాబాద్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దుర్కి గ్రామంలోని వైకుంఠ ధామంలో నెలకొన్న సమస్యలపై రెండు రోజుల క్రితం 'ఆంధ్రజ్యోతి' పత్రికలో వచ్చిన కథనానికి గ్రామ పంచాయతీ సిబ్బంది, పంచాయతీ సెక్రెటరీ సరిత స్పందించారు. మంగళవారం వైకుంఠ ధామానికి చేరుకుని, చెత్త చెదారాన్ని గ్రామ పంచాయతీ సిబ్బందితో తొలగించారు. ఈ సందర్భంగా పంచాయతీ సెక్రెటరీ సరిత మాట్లాడుతూ 'ఆంధ్రజ్యోతి' దినపత్రికలో వచ్చిన కథనానికి స్పందించి వైకుంఠ ధామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించామన్నారు.



భిక్కనూరు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

డబుల్ బెడ్‌రూం ఇళ్లను వెంటనే పంపిణీ చేయాలి

భిక్కనూరు, జూలై 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని కాచాపూర్ గ్రామంలో పూర్తి అయిన డబుల్ బెడ్ రూం ఇళ్లను వెంటనే పంపిణీ చేయాలని గ్రామస్థులు మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో డబుల్‌బెడ్‌రూం ఇళ్లు పూర్తి అయి సంవత్సరాలు గడుస్తున్న అధికారులు ఇప్పటి వరకు పంపిణీ చేయడం లేదని అన్నారు. వెంటనే అధికారులు డబుల్‌బెడ్‌రూం ఇళ్లలో మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు పంపిణీ చేయాలని లేనియెడల తామే సాముహిక ఇంటి ప్రవేశాలు చేస్తామని అన్నారు. అనంతరం తహసీల్దార్ సునీతకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండుగ



బోనాలను ఊరేగిస్తున్న సూర్యవంశీ ఆరెకటిక సంఘ సభ్యులు

కామారెడ్డి టౌన్, జూలై 15(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రంలో మంగళవారం సూర్యవంశీ ఆరె కటిక సంఘ సభ్యులు బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కట్ట మైసమ్మకు బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలు బాగా కురవాలని, పిల్లాపాపలు సుఖసంతోషాలతో ఏ అనారోగ్యాలు లేకుండా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. అమ్మవారుల ఆశీస్సులతో ఈ ఏడాది అన్ని మంచి పనులు జరగాలని కోరుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కోయిలకర్ కన్నయ్య, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



బాన్సువాడలో బోనమెత్తుకున్న పోచారం

బాన్సువాడ టౌన్: పట్టణంలోని ఆరె కటిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆషాఢ బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మహిళలు ప్రతీ ఇంటి నుంచి బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి దంపతులు నెత్తిన బోనమెత్తుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించేలా దీవించాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పోచారం సతీమణి పుష్ప, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ కాసుల బాల్‌రాజ్, నాయకులు కటికె సంఘ సభ్యులున్నారు.

పల్లె వెలుగులేవి?

- జిల్లాలో ఆర్టీసీ బస్సులు రాని గ్రామాలెన్నో!
- బస్సు సౌకర్యం లేక ఆటోలను ఆశ్రయిస్తున్న ప్రయాణికులు
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు, రైతులు
- బస్సు సౌకర్యం కల్పించాలని వేడుకోలు



7

పల్లెల్లో మొదలైన రాజకీయ సందడి

- స్థానిక సంస్థలకు సిద్ధమవుతున్న గ్రామస్థులు
- ఎంపీటీసీ స్థానాల కన్నా సర్పంచ్‌కే ఆశావహుల చూపు
- ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు పలు విధాలుగా కృషి



7



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి మంథని సామెల్

పెన్షన్‌దారుల మహాగర్జన విజయవంతం చేయాలి

ఎల్లారెడ్డి, జూలై 15 (ఆంధ్రజ్యోతి): పెన్షన్‌దారుల మహాగర్జనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి మంథని సామెల్ అన్నారు. మంగళవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని తెలంగాణ తల్లి ప్రాంగణంలో జరిగిన సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 18న నిజామాబాద్‌లోని లక్ష్మీ కల్యాణ మండపంలో జరిగే సన్నాహక సదస్సుకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని తెలిపారు. ఎన్నిక ముందు కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ప్రకారం వికలాంగులు, వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు బోధకాలు బీడీ గీత చేనేత కార్మికులు చేయూత పెన్షన్ దారులకు పెన్షన్ల పెంపు అములు చేయాలని డిమాండ్ చేశారు. సభను విజయవంతం చేయడానికి పెన్షన్ దారులు తరలిరావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పద్మారావు, వికలాంగులు ఆదిమూలం సతీష్ కుమార్, ప్రవీణ్, ఎల్ల బాబు, యాదగిరి లావణ్య రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

బీసీలపై మాట్లాడే నైతిక విలువ బీఆర్‌ఎస్‌కు లేదు

- మాజీ జడ్పీటీసీ నారెడ్డి మోహన్‌రెడ్డి

రామారెడ్డి, జూలై 15 (ఆంధ్రజ్యోతి): బీసీలపై మాట్లాడే నైతిక విలువ బీఆర్ఎస్ పార్టీకి లేదని రామారెడ్డి జడ్పీటీసీ నారెడ్డి మోహన్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ బీసీలకు ఏం చేసిందో చెప్పిన తర్వాత బీసీ వర్గంపై మాట్లాడాలని, కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు చేస్తున్న 42 శాతం రిజర్వేషన్‌తో పాటు, ప్రభుత్వంలో న్యాయ బద్ధమైన పదవులను కాంగ్రెస్ ప్రభుత్వం అందించడం వారికి మింగుడు పడటం లేదని ఆరోపించారు. బీసీలపై బీఆర్ఎస్ మొసలి కన్నీరు కార్చడం మానుకోవాలని సూచించారు. గత ఎన్నికల్లో అత్యధికంగా ఉన్న బీసీలు మీకు ఇచ్చిన తీర్పు సరిపోవటం లేదా అని ప్రశ్నించారు. తెలంగాణలోని బీసీల పట్ల మాట్లాడే హక్కు, టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చిన అప్పుడే కోల్పోయారని పేర్కొన్నారు.

పెద్దపులి కోసం కొనసాగుతున్న అన్వేషణ

- రంగంలోకి టైగర్ ట్రేజర్ టీంలు
- ఆదిలాబాద్, జగిత్యాల నుంచి నిజామాబాద్ మీదుగా కామారెడ్డి అడవిలోకి
- పెద్దపులి అడుగుజాడలు కనుకొంటున్న ట్రేజర్ టీం
- ఉన్నత జాతి ఎస్-12గా గుర్తించిన అటవీ అధికారులు
- రామారెడ్డి, మాచారెడ్డి అడవుల్లో కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్

కామారెడ్డి, జూలై 15(ఆంధ్రజ్యోతి)/రామారెడ్డి: కామారెడ్డి జిల్లాలోని రామారెడ్డి, మాచారెడ్డి అటవీప్రాంతంలో కలకలం సృష్టిస్తున్న పెద్దపులి ఆచూకీ కోసం అటవీ అధికారుల అన్వేషణ కొనసాగుతునే ఉంది. రేయింబవళ్లు అటవీ అధికారులు, ప్రత్యేక బృందాలు అటవీ ప్రాంతాల్లో పెద్దపులి కోసం గాలింపు చర్యలు చేపడుతునే ఉన్నారు. రామారెడ్డి మండలం స్కూల్ తండా అటవీ ప్రాంతంలో పెద్దపులి పంజా ఆనవాళ్లను అటవీ అధికారులు గుర్తించారు. పులుల్లో ఉన్నత జాతికి చెందిన ఎస్-12గా పెద్దపులి అని అధికారులు నిర్ధారించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కొమురం భీం అటవీ ప్రాంతం నుంచి జగిత్యాల అడవుల మీదుగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సిరికొండ, కామారెడ్డిలోని రామారెడ్డి, మాచారెడ్డి అటవీ ప్రాంతాల వైపు సంచరిస్తు వచ్చినట్లు అటవీ అధికారులు భావిస్తున్నారు. రామారెడ్డి, మాచారెడ్డి అటవీ ప్రాం తం కొమురం భీం, జగిత్యాల, సిరిసిల్ల శివారు ప్రాంతాలు కావడంతో పెద్దపులి సంచరిస్తు ఇక్కడికి వచ్చినట్లు అధికారులు నిర్ధారించారు. ఐదు రోజుల కిందట రామారెడ్డి మండలం స్కూల్ తండా అటవీ ప్రాంతంలో ఆవు మందలోని ఓ ఆవుపై దాడి చేసి హతమార్చింది. మరుసటి రోజు మరో మందలోని ఓ ఆవుపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న అటవీ అధికారులు రంగంలోకి దిగి గాలింపు చర్యలు చేపడుతున్నారు. రామారెడ్డి, మాచారెడ్డి అటవీ ప్రాంతాల్లో పెద్దపులి ఆచూకీ కోసం ట్రాకింగ్ కెమెరాలను ఏర్పాటు చేయడమే కాకుండా డ్రోన్ కెమెరాలతో అడవిని జల్లెడ పడుతున్నారు. ఆరు రోజులవుతున్నా పెద్దపులి ఆచూకీ లభ్యం కాలేదు. ఇదే సమయంలో పెద్దపులికి విష ప్రయో గం జరిగిందనే ప్రచారం సాగుతున్న నేపథ్యంలో బతికుందా ఎక్కడికైన వెళ్లిపోయిందా అనే దానిపై అటవీ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరుపుతున్నారు. పెద్దపులి ఒక దగ్గర నిలకడగా ఉండదని ప్రతిరోజూ సుమారు 20 నుంచి 30 కిలో మీటర్ల మేర పర్యటిస్తుందని అటవీ అధికారులు చెబుతున్నారు. అయితే జిల్లా అటవీ ప్రాంతంలో పెద్దపులి గత నాలుగు రోజులుగా జాడ కనిపించక పోవడంతో వేరేచోటుకు వెళ్లి ఉండవచ్చని భావిస్తున్నారు. ఒకవేళ విషప్రయోగం జరిగి మృతి చెంది ఉంటే పులి కళేబ రాలైన అటవీ ప్రాంతంలో లభించి ఉండేవని అటవీ అధికారులు చెబుతున్నారు. అయినప్పటికీ పెద్దపులి కోసం జిల్లా అటవీ ప్రాంతంలో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది.



మాచారెడ్డిలో పులి కోసం వెతుకుతున్న పోలీసులు (ఇన్‌సెట్‌లో) పులి అడుగు

రంగంలోకి టైగర్ ట్రేజర్ టీం

మహారాష్ట్రలోని అటవీ ప్రాంతాల నుంచి తెలంగాణలోకి పెద్దపులులు సంచరిస్తున్న విషయం తెలిసిందే. గతంలో

(మిగతా 8వ పేజీలో)



మాట్లాడుతున్న ఏడీఏ విజయలక్ష్మి

ఆయిల్‌పామ్ సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం

ఆర్మూర్, జూలై15 (ఆంధ్రజ్యోతి): ఆయిల్‌పామ్ పంటసాగుకు ప్రభుత్వం పలు రకాల సబ్సిడీలతో రైతులను ప్రోత్సహిస్తుందని ఆర్మూర్ ఏడీఏ విజయలక్ష్మీ అన్నారు. ఆర్మూర్ మండలం పిప్రి, మంథని గ్రామాల్లో మంగళవారం ఆయిల్‌పామ్ పంట సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ విజయలక్ష్మీ మాట్లాడుతూ ఈ పంటను ఒకసారి నాటితే నాలుగేళ్ల తర్వాత నిరంతర ఆదాయాన్ని 30ఏళ్ల పాటు ఇస్తుందన్నారు. కోతులు ముట్టని, పందుల బెడద, దొంగల బెడద లేకుండా, తక్కువ కూలీలు అవసరమ్యే పంట ఆయిల్‌పామ్ అన్నారు. ఆయిల్‌పామ్ సాగుచేస్తున్న చిన్నసన్నకారు రైతులకు 90శాతం రాయితీతో, ఎస్సీ, ఎస్టీ రైతులకు 100శాతం ఐదు ఎకరాల పైన సాగుచేసే రైతులకు 80శాతం సబ్సిడీపై డ్రిప్పు పరికరాలను అందజేస్తామన్నారు. సమావేశంలో పిప్రి సొసైటీ చైర్మన్ హేమంత్‌రెడ్డి, ఏవో హరికృష్ణ, ఉద్యానశాఖ అధికారి రాజు, క్లస్టర్ అధికారి నిషికాంత్, ప్రీ యూనిక్ కంపెనీ మేనేజర్ సాయికిరణ్, రాకేష్, రైతులు పాల్గొన్నారు.

'తీన్మార్ మల్లన్నపై దాడి అప్రజాస్వామికం'

ఆర్మూర్‌టౌన్, జూలై15 (ఆంధ్రజ్యోతి): తీన్మార్ మల్లన్నపై తెలంగాణ జాగృతి కార్యకర్తలు దాడి అప్రజాస్వామికమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్తి, జిల్లా గౌరవ అధ్యక్షుడు పోయేడి నర్సింలు గౌడ్ అన్నారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ సాధనకోసం బసీలు ఐక్యంగా ఉద్యమిస్తుంటే జీర్ణించుకోలేక తీన్మార్ మల్లన్నపై జాగృతి మూకలు దాడిచేయడం సమంజసం కాదని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గంగవ్వ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాస శ్యాం, ఉపాధ్యక్షుడు శ్రీరాంగౌడ్, నవీన్, ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంఘం మండల యూత్ కమిటీ ఎన్నిక

డొంకేశ్వర, జూలై15 (ఆంధ్రజ్యోతి): డొంకేశ్వర్ మండల గౌడయువజన సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో సమావేశమై పలు అంశాలపై చర్చించి మండల యువజన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మహేందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా సురేందర్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా రంజిత్ గౌడ్, కోశాధికారిగా మహేష్‌గౌడ్, జయింట్ సెక్రటరీగా నవదీప్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన సభ్యులను శాలువతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నారాగౌడ్, భూమాగౌడ్, దశాగౌడ్, నర్సాగౌడ్, మురళి గౌడ్, సత్యగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, భూమాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవోదయకు ఇద్దరు విద్యార్థుల ఎంపిక

ముప్కాల్ , జూలై 15 (ఆంధ్రజ్యోతి): ముప్కాల్ మండల కేంద్రంలోని కృష్ణవేణి హైస్కూల్‌కు చెందిన మన్విత్‌రాజ్, మన్నా నవోదయ పాఠశాలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కోట ప్రవీణ్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఎంపికైన విద్యార్థులను సన్మానించారు. నవోదయ సీటు రావడానికి తోడ్పడిన ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు. రాబోయే రోజుల్లో మరిన్ని పోటీ పరీక్షల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాజేందర్, డైరెక్టర్లు నర్సయ్య, రాజేందర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లిలో ఒకరు..

కమ్మర్‌పల్లి: మండలకేంద్రంలోని విజ్ఞానజ్యోతి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని సాదుల హర్షిత జవహర్ నవోదయకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ గుండోజి దేవేందర్ తెలిపారు. విద్యార్థినిని స్థానిక ఎస్సై అనీల్‌రెడ్డి శాలువా, మెమొంటోతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సౌమ్య, ఉపాధ్యాయులున్నారు.

ఉచిత మెగా వైద్యశిబిరం

రుద్రూరు, జూలై 15 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని మండల సమీకృత భవన ఆవరణలో లయన్స్ క్లబ్ ఆఫ్ రుద్రూర్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్, లయన్స్ కంటి ఆసుపత్రి బోధన్ వారిచే ఉచిత ఉచిత వైద్య సేవలు అందించారు. రుద్రూర్ మండల తహసీల్దార్ సురేందర్ నాయక్ చేతుల మీదుగా క్యాన్సర్ క్యాంపుని ప్రారంభించారు. ఎంపీడీవో సురేష్‌కుమార్ కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. పలు రకాల టెస్టులు, షుగర్‌టెస్టులు, ఈసీజీ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కంటి పరీక్షలు చేయించుకున్న 168 మందిలో వసరం అయిన రోగులకు ఉచితంగా చుక్కల మందులు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కేవీ మోహన్, కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, కోశాధికారి ఇమ్రాన్, జిల్లా చైర్మన్ శ్యామ్ సుందర్ పహాడే, డైరెక్టర్ పత్తి రాము, రాంరాజ్, రమేష్, తాహెర్, షామీర్, లింగాల శంకర్, పుట్టి సందీప్ పాల్గొన్నారు.

క్రైం న్యూస్

పంట చేనులో పడి ఒకరి మృతి

లింగంపేట, జూలై 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని శెట్పల్లిసంగారెడ్డికి చెందిన మార్గం రాజు (38) పొలం దున్నడానికి వెళ్లి మూర్చతో పడి మృతిచెందాడు. మృతుడి భార్య మల్లేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రదీప్‌కుమార్ తెలిపారు. రాజు సోమవారం మధ్యాహ్నం పంట చేనులో పొలం దున్నడానికని ఇంటి నుంచి రాత్రి వరకు తిరిగి రాకపోవడంతో మృతుడి భార్య, తండ్రి ఫోన్ చేసినా స్పందించకపోవడంతో పొలం వద్దకు వెళ్లి చూడగా బురదలో బోర్లపడి ఉన్నాడని, ఇతరుల సహయంతో పైకి లేపగా మృతి చెందినట్లు తెలిసిందని ఫిర్యాదులో పేర్కొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వృద్ధురాలి మృతి

కామారెడ్డిటౌన్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లాకేంద్రంలోని రైల్వేస్టేషన్ పార్కింగ్ సమీపంలో గుర్తుతెలియని వృద్ధురాలు అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం చేరవేయడంతో ఏఎస్పీ చైతన్యరెడ్డి, పట్టణసీఐ నరహరి ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. వృద్ధురాలిని ఎవరైనా హత్యచేసి ఉంటారని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ పోలీసులు తెలిపారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధురాలికి గాయాలు

రెంజల్, జూలై15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బోర్గాం గ్రామానికి చెందిన కమ్మరి శాంతాబాయిని ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో స్వల్ప గాయాలు అయ్యాలైటన్లు స్థానికులు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ నుంచి తాడ్‌బిలోలి వెళ్తున్న ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న శాంతాబాయి స్వగ్రామామైన బోర్గాంలో బస్సు దిగింది. ఆ సమయంలో ఆమె చీర టైరుకు తట్టుకొని పడిఎయిఇంది. దీంతో ఆమెకు గాయాలయ్యాయని, బస్సు డ్రైవర్ 108కు సమాచారం అందించి వృద్ధురాలిని చికిత్స నిమిత్తం నిజామాబాద్ ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.

శంకోరలో బంగారం, నగదు చోరీ

వర్ని, జూలై 15 (ఆంధ్రజ్యోతి): మండలం శంకోర గ్రామంలో దొంగతనం జరిగింది. పాల్త్యా రవీందర్ ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి రెండు తులాల బంగారం, 30తులాల వెండి, రూ.18వేల నగదును ఎత్తుకెళ్లారు. ఈ ఘటనపై బాధితుడు వర్ని పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఎస్సై మహేష్ పోలీసు సిబ్బంది, క్లూస్ టీంతో ఘటనాస్థలాన్ని పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు.

క్వారీ పేరుతో మంజీరా నదికి ఉరి వేయొద్దు

● సాగు, తాగునీటికి ఇబ్బందులు తప్పవని ఆందోళన ● క్వారీ పనులను అడ్డుకున్న రైతులు ● జేసీబీ, టిప్పర్లను సీజ్‌చేసిన తహసీల్దార్

కోటగిరి, జూలై 15 (ఆంధ్రజ్యోతి): క్వారీ పేరుతో మంజీర నదికి ఉరి వేయొద్దని, క్వారీ అనుమతులను తక్షణమే రద్దు చేయాలని రైతులు పోతంగల్ మండలంలోని సుంకిని గ్రామంలో మంగళవారం నిరసనకు దిగారు. సుంకిని గ్రామంలో రైతులు ఇసుక క్వారీ పనులను గ్రామస్థులు అడ్డుకున్నారు. మంజీర నదిలో గతవారం రోజుల నుంచి క్వారీ నిర్వహించేందుకు కాంట్రాక్టర్లు ఏర్పాట్లు చేసుకుని టిప్పర్లు, జేసీబీ సాయంతో మొరం రోడ్డు వేయడంతోపాటు ఇసుక డంపింగ్‌కు పనులు ప్రారంభించారు. మంజీర నది ఒడ్డున 207సర్వే నెంబర్ ఇసుక డంప్ చేసుకునేందుకు తమకు అనుమతి ఉందంటూ కాంట్రాక్టర్ పనులు చేపట్టడంపై మంజీర నది పరివాహక రైతులు మండిపడ్డారు. సుంకినితో పాటు చుట్టు పక్కల గ్రామాల రైతులు క్వారీ వద్దకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మొరం టిప్పర్లను, జేసీబీలను అడ్డుకున్నారు. తామంత మంజీర నదిపై ఆధారపడి పంటలు పండించుకుంటున్నామన్నారు. ఎత్తిపోతల పథకాలు, తాగునీటి పథకాలు, వ్యవసాయ పంపుసెట్లు మంజీర నదిపై ఆధారపడి ఉన్నాయన్నారు. ఇసుక తవ్వకాలు చేపడితే మంజీర నది పరివాహక ప్రాంతం ఏడారిగా మారే ప్రమాదం ఉందని వాపోయారు. ఈ విషయమై బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు రైతులు వివరించారు. అనుమతులు లేకపోయినా పనులు చేపట్టడంపై ఎమ్మెల్యే సైతం ఆగ్రహం వ్యక్తం చేసినట్లు రైతులు తెలిపారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ గంగాధర్ క్వారీ వద్దకు చేరుకుని క్వారీకి అనుమతులు లేవని జేసీబీతోపాటు నాలుగు టిప్పర్లను సీజ్‌చేశారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నామని వెల్లడించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ హన్మంతు, మాజీ జడ్పీటీసీ శంకర్, నాయకులు మాధవ రావు, హన్మంత రావు, సంపత్, షాజీ, భగవాన్ రావు, రాంబాబు, వాసుబాబు పాల్గొన్నారు.



ఎక్స్‌కవేటర్‌తో రోడ్డును తవ్వుతున్న దృశ్యం

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

బోధన్, జూలై15 (ఆంధ్రజ్యోతి): పేదప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, బోధన్ పట్టణానికి కొత్తగా రెండు బస్తీ దవాఖానాలు మంజూరయ్యాయని బోధన్ సబ్‌కలెక్టర్ వికాస్‌మహతో అన్నారు. మంగళవారం బస్తీ దవాఖానా కోసం స్థలపరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోధన్ పట్టణానికి రెండు బస్తీదవాఖానాలు మంజూరయ్యాయని పేర్కొన్నారు. శక్కర్‌నగర్ ప్రాంతంలోనే గతంలో బస్తీ దవాఖానాను ఏర్పాటు చేశామని తెలిపారు. బస్తీ దవాఖానా కోసం స్థలం పరిశీలన చేస్తున్నామన్నారు. గంజ్ ప్రాంతంలోని కమ్యూనిటీహాల్‌ను పరిశీలించగా అక్కడ స్థానికులు అభ్యంతరాలు వ్యక్తం చేశారన్నారు. బ్రాహ్మణగల్లీలోని చావిడి వద్ద ఆ ప్రాంతం బస్తీ దవాఖానా ఏర్పాటుకు అనువుగా ఉందని భావిస్తూ ఏర్పాట్లకు ప్రతిపాదనలు డీఎంహెచ్‌వోకు పంపాలని సిబ్బందిని ఆదేశించామన్నారు. సబ్ కలెక్టర్ వెంట బోధన్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, మున్సిపల్ డీఈ యోగేష్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ స్రవంతి తదితరులున్నారు.



బస్తీ దవాఖానా కోసం స్థల పరిశీలన చేస్తున్న సబ్ కలెక్టర్

సిద్దులగుట్ట అభివృద్ధికి రూ. 50 లక్షలు

ఆర్మూర్, జూలై15 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలోని ప్రసిద్ధ నవనాథ సిద్దులగుట్ట ఆలయ అభివృద్ధి పనులకు ప్రభుత్వం రూ.50లక్షలు మంజూరు చేసింది. ఇటీవల మంత్రి జూపల్లి కృష్ణరావ్ సిద్దులగుట్ట ఆలయాన్ని సందర్శించినప్పుడు ధర్మశాలల నిర్మాణానికి రూ.50లక్షలు మంజూరు చేయాలని ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి మంత్రిని కోరారు. హామీ మేరకు ప్రభుత్వం ఆలయ అభివృద్ధి పనులకు నిధులు మంజూరుచేసింది.

ఈవ్‌టీజింగ్ చేస్తే షీటీంకు సమాచారం ఇవ్వాలి

ఆర్మూర్, జూలై15 (ఆంధ్రజ్యోతి): మహిళలు, విద్యార్థినీల పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తించిన, ఈవ్‌టీజింగ్ చేసిన షీటీంకు సమాచారం ఇవ్వాలని సబ్‌డివిజన్ షీటీం సభ్యులు విఘ్నేష్, సుమతి అన్నారు. ఆలూర్ మండలం మిర్ధాపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినిలు, మహిళలు, ఉద్యోగినిలు ఈవ్‌టీజింగ్, వేధింపులకు గురైతే పోలీస్‌శాఖ ఏర్పాటు చేసిన షీటీంకు సమాచారం ఇవ్వాలన్నారు. క్యూఆర్ కోడ్ ద్వారా షీటీం వారికి ఫిర్యాదు చేసే విధానాన్ని విద్యార్థినిలకు వివరించారు. షీటీం నెంబర్ 8712659795, డయాల్ 100లకు సైతం సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్లు బాధితులకు అందజేత

ఆర్మూర్‌టౌన్, జూలై15 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ముగ్గురు బాధితులకు ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ మంగళవారం సెల్‌ఫోన్‌లను అందజేశారు. ఇటీవల సాయిచరణ్, సాజిదబేగాం, చింతల నవ్యలు తమ సెల్‌ఫోన్‌లను పోగొట్టుకోవడంతో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సేకరించి బాధితులకు అందించినట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

పలు వార్డుల్లో డ్రై డే కార్యక్రమం

ఆర్మూర్‌టౌన్, జూలై15 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో మంగళవారం డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వందరోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 2, 15, 18 వార్డులలో పారిశుధ్య పనులను చేపట్టి సీజన్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తలు చేపట్టాలని, సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను వాడవద్దని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రాజు, పర్యావరణ ఇంజనీర్ పూర్ణ మౌళి, ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురేష్, వార్డు ఆఫీసర్‌లు, జావాన్లు, ఆశవర్కర్లు, మెప్మా ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు

తొర్తిలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

ఏర్గట్ల, జులై15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తొర్తి గ్రామానికి చెందిన శివరాత్రి రమ్యకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.20 వేల చెక్కును కాంగ్రెస్ నాయకులు మంగళవారం లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మండల యువజన నాయకుడు దానం గంగమోహన్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కౌడ పెద్ద భూమేష్, అడ్వాల గంగాధర్, సురేష్, గంగాధర్‌లు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఘనంగా సీత్లా పండుగ

నవీపేట, జూలై15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మద్దెపల్లి మంగళవారం సీత్లా పండుగను ఘనంగా నిర్వహించారు. స్థానిక గిరిజనులు సేవాలాల్ మందిరం, జగదాంబ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాలికలు తలపై ప్రసాదాలను ఎత్తుకుని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో పూజలు నిర్వహించారు.

చందమియ బాగు తాండాలో ఘనంగా సీత్లా పండుగ

జక్రాన్‌పల్లి: మండలంలోని చందమీయ బాగుతండాలో మంగళవారం సీత్లా పండుగను మహిళలు. చిన్నారులు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పుష్కలంగా వర్షాలు కురియాలని, చెరువులు నిండాలని, పంట లు పండాలని, పాడి పశువు, ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ నైవేద్యాలను మహిళలు నైవేద్యాలు ఎత్తుకొని ఊరేగింపుగా వెళ్లా రు. అనంతరం జగదాంబకు నైవేద్యాలు వేసి గిరిజన మహిళలు, తండా పెద్దలు మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం తండా గ్రామస్థులు వన బోజనాలకు వెళ్లారు. కార్యక్రమంలో చందమీయ బాగు తాండా గ్రామస్థులు, తాండ పెద్దలు పాల్గొన్నారు.



జరిగిన సీత్లా పండుగలో గిరిజన బాలికలు

లింబాద్రి గుట్ట అభివృద్ధికి రూ.4కోట్లు

భీమ్‌గల్, జూలై15 (ఆంధ్రజ్యోతి): భీమ్‌గల్ శివారులోని పుణ్యక్షేత్రమైన లింబాద్రిగుట్ట ఆలయ అభివృద్ధికి పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ రూ.4కోట్లు మంజూరు చేశారు. ఈ మేరకు ప్రొసీడింగ్ కాపీని పర్యాటక శాఖ మంత్రి దూపల్లి కృష్ణరావు విడుదల చేశారు. దక్షిణ బద్రీగా పేరు గాంచిన లింబాద్రిగుట్ట ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్, డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్, పీసీసీ అధ్యక్షుడు బొమ్మమహేష్ కుమార్‌గౌడ్ దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఆయన పర్యాటక శాఖ ద్వారా రూ.4కోట్ల మంజూరు చేయించారు.

ఎరువుల దుకాణం తనిఖీ

రెంజల్, జూలై15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారిసిద్ది రామేశ్వర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీచేశారు. ఎరువుల వ్యాపారులు రైతులను అధిక ధరలకు అమ్మి మోసం చేయొద్దని అన్నారు. ప్రైవేట్ కంపెనీలు ఇచ్చే మందులను ప్రభుత్వ ఆమోదం లేకుండా విక్రయించొద్దని, ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

భీమ్‌గల్, జూలై15 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మున్సిపల్ కమిషనర్ గోపి గంగాధర్ వార్డెన్‌కు సూచించారు. మంగళవారం భీమ్‌గల్‌లోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మంచినీటి ప్లాంట్‌ను పరిశీలించి రిపేర్‌లో ఉన్నందున తొందరగా బాగుచేయించాలని సూచించారు. విద్యార్థులకు మెనూప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఆయనవెంట మున్సిపల్ మేనేజర్ నరేందర్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి: సీపీఎం

మాక్లూర్, జూలై15 (ఆంధ్రజ్యోతి): అర్హులైన ప్రతీఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు అందజేయాలని సీపీఎం జిల్లాకమిటీ సభ్యులు కొండ గంగాధర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆయన మాట్లాడుతూ పేదలందరికీ ఇందిరమ్మఇళ్లు అందజేస్తామని హామీ ఇచ్చి కొందరికి మాత్రమే ఇస్తున్నారని అన్నారు. అర్హులందరికీ ఇళ్లు ఇవ్వాలని తహసీల్దార్ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమలో సీపీఎం నాయకుడు వంశీ, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ప్రొసీడింగ్ ప్రతుల అందజేత

కమ్మర్‌పల్లి, జూలై15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని హసాకొత్తర్ గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరైన ఇళ్లకు సంబంధించిన ప్రొసీడింగ్ ప్రతులను కిసాన్ ఖేత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పడిగెల ప్రవీణ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవతి గంగాధర్‌తో కలిసి అందజేశారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు గోపిడి లింగారెడ్డి, శ్రీధర్, కుందేటి శ్రీనివాస్, మంద భాగ్య, కల్లెడ లత, పంచాయతీ కార్యదర్శి నర్సయ్య పాల్గొన్నారు.

మాలల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

కోటగిరి,జూలై15(ఆంధ్రజ్యోతి): బాన్సువాడ నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల 27న నిర్వహించనున్న మాలల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బాన్సువాడ డివిజన్ అధ్యక్షుడు మిర్జాపూర్ సాయన్న కోరారు. కోటగిరి మండలకేంద్రంలో మంగళవారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27న మాలల ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి వివేక్ వెంకట స్వామితోపాటు ఇతర రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మాలలు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహనాడు సంఘం నాయకులు భూమయ్య, జ్యోతి పాల్, పాల గంగారాం, మారుతి, సుభాష్, అర్జున్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగంగా చేపట్టాలి

బోధన్,జూలై15(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు తమ ఇంటి నిర్మాణ పనులను వేగవంతం చేసుకోవాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం బిల్లులు లభిస్తున్నాయన్నారు. మొదటి విడతలో బోధన్‌లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ లబ్ధిదారులకు మొదటివిడతగా రూ.లక్ష వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. ఈ సందర్భంగా రాకాసిపేట్‌కు చెందిన ఇందిరమ్మ లబ్ధిదారులు సబ్‌కలెక్టర్ కార్యాలయంతో పాటు రెవెన్యూ కార్యాలయంలో స్వీట్లను పంపిణీ చేశారు. లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసుకోవాలని కోరారు.

పంట సాగు విధానంపై సదస్సుకు రైతులు తరలిరావాలి

రెంజల్,జూలై15(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని సరయు గార్డెన్స్‌లో బుధవారం నిర్వహించే పామాయిల్ సాగు విధానం సదస్సుకు రైతులు తరలిరావాలని మండల అధ్యక్షులు మొబిన్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పామాయిల్ సాగు విధానం, మార్కెటింగ్ విధానంపై ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, యూనిక్ పామాయిల్ ప్రతినిధులు, శాస్త్రవేత్తలు ఈ సదస్సుకు విచ్చేసి రైతులకు అవగాహన కల్పిస్తామన్నారు. రైతులు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలన్నారు.



ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న వినయ్‌రెడ్డి

పర్యాటక ప్రాంతాన్ని పరిశీలించిన నాయకులు

డొంకేశ్వర్, జూలై15 (ఆంధ్రజ్యోతి): డొంకేశ్వర మండలం ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ ప్రాంతాన్ని ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్‌కుమార్ రెడ్డి పరిశీలించారు. టూరిజం ఏర్పాటు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డొంకేశ్వర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించారు. గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో చేపల మార్కెట్ కోసం రేకులషెడ్డును ఏర్పాటు చేయాలని సంఘం సభ్యులు ఆయనకు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూమేష్‌రెడ్డి, షైపాల్, దేగాం గంగారెడ్డి, మారంపల్లి లిఫ్ట్ చైర్మన్ బొజారెడ్డి, వైఎస్ గంగాధర్, సాయన్న, గణేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పరిశీలన

రెంజల్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనుల్లో ఎటువంటి జాప్యం లేకుండా చూడాలని డీఎల్‌పీవో నాగరాజు అన్నారు. మంగళవారం మండలంలోని బోర్గాం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ పథకం ద్వారా ఇంటి నిర్మాణ పనులను చేపట్టినట్లు చెప్పారు. అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ప్రతీరోజు ఇందిరమ్మ ఇళ్ల పర్యవేక్షణను చేపట్టాలని అన్నారు. అనంతరం పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ బోధన్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కార్తీక్ యాదవ్, రవి తదితరులున్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

కోటగిరి,జూలై15(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతీఒక్కరు సహకరించాలని కోటగిరి ఎస్సై సునీల్ పేర్కొన్నారు. కోటగిరి మండలంలోని కొత్తపల్లిలో మంగళవారం మత్తుపదార్థాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కల్తీ కల్లు సేవించి ఎంతోమంది అమాయకులు మృత్యువాత పడ్డారన్నారు. అల్ప్రాజోలం వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితాలు నాశనం అవుతాయన్నారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేస్తే ఓటీపీలు చెప్పవద్దని, ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో తప్పనిసరి హెల్మెట్లు ధరించాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డిపై నిరాధరమైన ఆరోపణలు మానుకోవాలి'

వేల్పూర్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఆధిపత్య పోరులో నెగ్గేందుకు మానాల మోహన్‌రెడ్డి ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డిని విమర్శిస్తూ నిరాధరమైన ఆరోపణలు చేయడం సరికాదని బాల్కొండ నియోజకవర్గ బీఆర్‌ఎస్ నాయకులు అన్నారు. మంగళవారం వేల్పూర్‌లో ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి సొంత గృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బాల్కొండ నియోజకవర్గ బీఆర్‌ఎస్ నాయకులు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చలేక ప్రజల దృష్టిని మళ్లించడానికి చేస్తున్న చౌకబారు ప్రయత్నమే మానాల మోహన్‌రెడ్డి 17వ తేదీ వేల్పూర్‌కు వస్తున్నట్లు ప్రకటించడమేనన్నారు. అధికార పార్టీ ప్రభుత్వంలో ఉంటు ప్రజకు ఇచ్చిన హామీలు నెరవేర్చే ప్రయత్నంలో ఉండాల్సిన మానాల మోహన్‌రెడ్డి ప్రతిపక్ష పార్టీ నాయకులపై చిల్లర రాజకీయాలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ పథకాలు అందని వారిని ఈనెల 17న వేల్పూర్‌కు తీసుకొస్తామని, వారందరికి పథకాలు అందాయని నిరూపించకపోతే క్షమాపణ చెప్పి రాజకీయ సన్యాసం తీసుకుంటారా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆయా మండలాల టీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు శేఖర్‌రెడ్డి, నాగధర్‌రెడ్డి, నాయకులు రేగుంట దేవేందర్, కల్లెడ ఏలియా, బద్దం నర్సారెడ్డి, బద్దం రవి, సామ వెంకట్‌రెడ్డి, మిట్టపల్లి మహిపాల్, శర్మనాయక్, పసుల ముత్తెన్న, ఏలేటి రమేష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

మహిళా సంఘాలకు వడ్డీ రాయితీ

నవీపేట, జూలై15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 1145 మహిళా సంఘాలకు రూ.1,23,59498 వడ్డీరాయితీ మంజూరైందని ఏపీఎం భూమేష్ గౌడ్ తెలిపారు. 2024 ఏప్రిల్ నుంచి 2024 ఆగస్టు వరకు ఈ వడ్డీ రాయితీ మంజూరైందని సంబంధిత వడ్డీ రాయితీని బుధవారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి చేతులమీదుగా మహిళ సంఘాల సభ్యులకు అందజేస్తామని ఏపీఎం తెలిపారు.

తీన్మార్ మల్లన్న దిష్టిబొమ్మ దహనం

రెంజల్,జూలై15 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్న చిత్రపటాన్ని మండలంలోని సాటాపూర్ చౌరస్తాలో దిష్టిబొమ్మదహనం చేసి పోలీస్ స్టేషన్‌లో ఎమ్మెల్సీ మల్లన్నపై ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా సర్పంచ్‌ల సంఘం జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు వికార్ పాషా, బీఆర్‌ఎస్ మాజీ మండల అధ్యక్షులు కాశం సాయిలు మాట్లాడారు. ఎమ్మెల్సీ పదవిలో ఉండి అమర్యాదగా మాట్లాడడం సరికాదని, బీసీ రిజర్వేషన్‌పై ఉద్యమిస్తున్న ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు రఫీర్, రాఘవేందర్, ముఖీం, రాఘవచారి, రాము, బుజ్జి, పిల్లల ప్రవీణ్, మౌలానా, సుధాకర్ రావు, సాయిలు, అన్సర్, భూమయ్య, చింటు పాల్గొన్నారు.



మల్లన్న దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

గ్రంథాలయం ఎదుట ఉన్న కల్లు బట్టీ, బెల్టుషాపును తొలగించాలి

ఎడపల్లి, జూలై15(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని గ్రంథాలయం ఎదుట అక్రమంగా నడుపుతున్న కల్లు బట్టీని, బెల్టు షాపును వెంటనే తొలగించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి ఎక్సైజ్ అధికారులను సూచించారు. మంగళవారం ఎడపల్లి మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని ఆయన అకస్మికంగా తనిఖీచేశారు. గ్రంథాలయం ఎదురుగా అక్రమంగా నిర్వహిస్తున్న కల్లు బట్టీ, బెల్టుషాపుల వద్ద మద్యం ప్రియులు బహిరంగంగానే కల్లు, మద్యం సేవిస్తుండడంతో ఆయన ఎక్సైజ్ అధికారులపై మండిపడ్డారు. గ్రంథాలయం ఎదుట అక్రమంగా నిర్వహిస్తున్న కల్లు బట్టీని, బెల్టు షాపును తొలగించాలని గత ఆరు నెలలుగా ఎక్సైజ్ అధికారులకు తెలిసినా నేటివరకు తొలగించక పోవడమేంటని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. అభ్యర్థులు పోటీ పరీక్షలకు సిద్ధమవ్వడానికి కావాల్సిన పుస్తకాలు గ్రంథాలయంలో అందుబాటులో ఉన్నా ఎదురుగా నిర్వహిస్తున్న కల్లుబట్టీ, బెల్టుషాపు వల్ల విద్యార్థులు గ్రంథాలయానికి రాలేక పోతున్నారన్నారు. ఇప్పటికే తాము ఎక్సైజ్ అధికారులకు తెలిపామన్నారు. గ్రంథాయలం ఎదుట మందు బాబుల వీరంగం, చెడు ప్రవర్తనల పట్ల ఇప్పటికే పలు ఫిర్యాదులు అందాయన్నారు. అధికారులు స్పందించి తొలగించకపోతే కలెక్టర్‌కు, ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డికి, ఇంచార్జీ మంత్రికి ఫిర్యాదు చేస్తామన్నారు.



కల్లుబట్టి నిర్వాహకుడితో మాట్లాడుతున్న చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి



మద్నూర్‌లో అమ్మవారికి బోనాలు తీసుకెళుతున్న మహిళలు

అమ్మా.. సల్లంగ చూడు

● గ్రామ కుల దేవతలకు బోనాల సమర్పణ

మద్నూర్, జూలై 15 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి మద్నూర్ మండలంలోని ఏ గ్రామంలో చూసినా బోనాల సందడి కనిపిస్తుంది. బోనాల పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. మంగళవారం మండల కేంద్రంలో కుల సంఘాల ఆధ్వర్యంలో గ్రామ కులదేవతలకు వివిధ వర్గాల ప్రజలు, వర్షాలు బాగా కురవాలని, పాడి పంటలు పండాలని, గ్రామాలు కుటుంబాలు చల్లగా ఉండాలని కోరుకుంటూ గ్రామ దేవతలకు బోనాలు సమర్పించారు. తెల్లవారుజాము నుంచే మహిళలు తమ, తమ కుల సంఘాల ఆధ్వర్యంలో డప్పు చప్పుళ్లతో బోనాలు తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు.

● బోనాల ప్రాధాన్యం

బోనాలు అమ్మవారిని (శక్తి స్వరూపిణి) పూజించే పండుగ, సంస్కృతిలో ఒక భాగం, ఇది ప్రజల విశ్వాసాలు, సాంప్రదాయాలు, ఆచారాలను ప్రతిబింబిస్తుంది. అమ్మవారిని ఆడబిడ్డగా భావించి అత్తవారింటి నుంచి తీసుకువచ్చి బోనం, చీర, సారే సమర్పించి తిరిగి అత్తవారింటికి పంపడమే బోనాల జాతరగా అభివర్ణిస్తారు. మొదటి, చివరి రోజుల్లో గ్రామ దేవతలకు బోనాలు సమర్పిస్తారు.



ఆలయం వద్ద పూజలు నిర్వహిస్తున్న భక్తులు

నాళేశ్వర్ వాగు నుంచి
ఇసుక అక్రమ రవాణా

నవీపేట, జూలై 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నాళేశ్వర్ వాగు నుంచి ఇసుక అక్రమ రవాణా జోరుగా కొనసాగుతుంది. నాళేశ్వర్, తల్వేద గ్రామాల మధ్యన ఉన్న వాగు నుంచి నిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో పలువురు ఇసుక అక్రమార్కులు ట్రాక్టర్ల ద్వారా పగటిపూట స్థానిక వాగు నుంచి ఇసుకను ట్రాక్టర్ల ద్వారా తీసుకువచ్చి గ్రామ శివారులో ఇసుక డంప్‌లను ఏర్పాటు చేస్తున్నారు. అనంతరం రాత్రి 9గంటల నుంచి ఉదయం 6గంటల వరకు మండలంలోని వివిధ గ్రామాలకు ఇసుకకు ట్రాక్టర్‌కు 6వేల నుండి 6500రూపాయల వరకు విక్రయిస్తున్నారు. ఈ విషయం అధికారుల దృష్టికి వచ్చిన వారు పట్టించుకోవడం లేదని దీంతో ఇసుక అక్రమార్కుల ఆటలు మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగుతుందని పలువురు స్థానికులు పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నాళేశ్వర్ వాగు నుంచి ఇసుక అక్రమ రవాణా అరికట్టడంతో పాటు అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంప్‌ను స్వాధీనం చేసుకోవాలని పలువురు స్థానికులు కోరుతున్నారు.

'పట్టా'భిషేకానికి సర్వం సిద్ధం

» హాజరుకానున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ » ఏర్పాట్లను పర్యవేక్షించిన వీసీ యాదగిరి రావు
» బందోబస్తును సమీక్షించిన పోలీస్ కమిషనర్ సాయిచైతన్య

డిచ్‌పల్లి, జూలై 15 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనివర్సిటీలో బుధవారం జరగనున్న రెండో స్నాతకోత్సవానికి గవర్నర్, వర్సిటీ చాన్స్‌లర్ జిష్ణుదేవ్ వర్మ హాజరుకానుండటంతో వైస్ చాన్స్‌లర్ ప్రొ.యాదగిరి రావు, రిజిస్ట్రార్ యాదగిరిలు మంగళవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా స్నాతకోత్సవం డాగ్ స్క్వాడ్ బృందం, బాంబు డిస్పోజల్ బృందం పర్యవేక్షించారు. 7వ పోలీస్ బెటాలియన్ పోలీస్ అధికారులు గవర్నర్‌కు గాడ్ ఆఫ్ ఆనార్ టీం రిహార్సల్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో పోలీస్ కమిషనర్ సాయిచైతన్య, వీసీ యాదగిరి రావుకు గౌరవ వందనం సమర్పించారు. వీసీ, రిజిస్ట్రార్, కంట్రోలర్, డీన్స్‌తో కలిపి మాక్ సెషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిసిప్షన్ కమిటీ, డయాస్ కమిటీ, సెనేట్ కమిటీ, ప్రింటింగ్ కమిటీ, ప్రెస్ అండ్ మీడియా కమిటీ, ఎంట్రీ అండ్ రెగ్యులేషన్, డిసిప్లేన్, గోల్డ్ మెడల్ కమిటీ క్యాంపస్ రిజర్వేషన్ కమిటీ కన్వీనర్ ప్రొ.ఘంటా చంద్రశేఖర్, ప్రొ. కనకయ్య, ప్రొ.ఆరతి, ప్రొ.రాంబాబు, ప్రొ. ఆంజనేయులు, ప్రొ.రవీందర్, ప్రిన్సిపాల్ మామిడాల ప్రవీణ్, ప్రొ.పాత నాగరాజు, పీఆర్వో ఆఫ్ డైరెక్టర్ డా.పున్నయ్యతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



గవర్నర్ గౌరవ వందనం కోసం పోలీసుల రిహార్సల్స్

ఆరు విభాగాలతో ప్రారంభమై 31 కోర్సులకు ..

2006 ఏడాదిలో ఆరు విభాగాలతో ప్రారంభమైన తెలంగాణ యూనివర్సిటీ ప్రస్తుతం 24 విభాగాలలో 31 కోర్సులలో విస్తరించింది. డిచ్‌పల్లిలోని ప్రధాన క్యాంపస్‌తో పాటు, భిక్కనూరు సౌత్ క్యాంపస్, సారంగాపూర్ బీఈడీ కళాశాలలు కొనసాగుతున్నాయి. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పరిధిలో 109 అనుబంధ యూజీ, పీజీ కళాశాలలు ఉండగా 31 కోర్సులకు గాను 19 అప్రూడ్ రెగ్యూలర్, 12 సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు, 7 పీహెచ్‌డీ కోర్సులు, కొనసాగుతున్నాయి.

డిపార్ట్‌మెంట్ల వారీగా గోల్డ్ మెడల్ అందుకునే వారు వీరే

తెలంగాణ వర్సిటీలో నేడు జరిగే స్నాతకోత్సవం సందర్భంగా 157 విద్యార్థులకు పీహెచ్‌డీ గోల్డ్ మెడల్స్ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అంద జే యనున్నారు. తెలుగు - 21, ఇంగ్లీష్-8, వాణిజ్య విభాగం-9, కామ ర్స్-13, స్టాటిటిక్స్-1, బొటనీలో - 19, జియో ఇన్ఫర్మెటిక్-1, ఆర్గానిక్ కె మిస్ట్రీ-8, ఫార్మా సుటికల్ కెమిస్ట్రీ-14, ఎకానిమక్స్-20, మాస్ కమ్యూనికేషన్-8, పొలిటికల్ సైన్స్-1, పబ్లిక్ యాడ్-1, బంగారు పతకాలను అందుకోను న్నారు.



స్నాతకోత్సవం స్టేజీ ఏర్పాట్లను పరిశీలిస్తున్న సీపీ సాయి చైతన్య

గ్రాడ్యుయేట్‌లు, పోస్ట్ గ్రాడ్యుయేట్‌లు

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో 2014 నుంచి 2023 వరకు పోస్ట్ గ్రాడ్యుయేషన్ పీజీలో 15,557 విద్యార్థులు, డిగ్రీలో 60,660 విద్యార్థులు, బీఈడీలో 10,079 విద్యార్థులు విద్యాభ్యాసం పూర్తి చేశారు.

బంగారు పతకాల కోసం 33.80లక్షల విరాళం

తెలంగాణ యూనివర్సిటీలో నిర్వహించే కాన్వకేషన్ యూజీ, పీజీ అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అతిధుల చేతుల మీదుగా బంగారు పతకాలు అందజేసి సత్కరించనున్నారు. పీహెచ్‌డీ, డాక్టరేట్ సాధించిన వారికి అధికారికంగా పట్టలు అందజేస్తారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు ప్రముఖులు, విద్యాసంస్థల అధిపతులు, స్వచ్ఛంద సేవ అధిపతు లు, తెలంగాణ వర్సిటీకి 33.80లక్షలు విరాళాలు ఇచ్చారు. ఈ డబ్బును వర్సిటీ ఉన్నతాధికారులు బ్యాంకులో డిపాజిట్ చేశారు. వడ్డీ రూపంలో వచ్చే డబ్బులతో విద్యార్థులకు 130 బంగారు పతకాలు, చేయించారు.

విజృంభిస్తున్న విష జ్వరాలు

● డివిజన్ పరిధిలో 20 కేసులు నమోదు
● నీటి గుంతలతో దోమల వృద్ధి



కాలనీలో ఉన్న చెత్త

ఆర్మూర్ టౌన్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్, డివిజన్ పరిధిలోని విష జ్వరాలు విజృంభిస్తుండటంతో ప్రజలు ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్సలు చేయించుకుంటున్నారు. వస్తున్న సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, ఫైలేరియా వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇంటి పరసరా ప్రాంతాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకొని, నీటి నిల్వలు లేకుండా జగ్రత్తలు పాటించాలని మున్సిపల్, వైద్య సిబ్బంది ప్రజలకు సూచనలు చేస్తున్నారు. దోమలు వృద్ధి చెందకుండా జాగ్రత్తలు చేపట్టాలని తెలుపుతున్నా మున్సిపల్ అధికారులు కాలనీలో ఉన్న చెత్తను వెంట వెంటనే తీసుకెళ్లక పోవడం అలాగే అప్పుడప్పుడు కురుస్తున్న వర్షపు నీరు రోడ్డుపై నిల్వ ఉం డడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతీ కాలనీలో గల డ్రైనేజీలలో బ్లీచింగ్ పౌడర్ చల్లి దోమలు వృద్ధి చెందకుండా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు వేడుకుంటున్నారు. డివిజన్‌లో ఇప్పటి వరకు ప్రభుత్వ ఆసుపత్రిలో 20 డెంగ్యూ కేసులు నమోదైనట్లు తెలిసింది. అప్పుడప్పుడు కురుస్తున్న వర్షాలకు రోడ్లపై నీరు నిలిచి దోమలు వృద్ధి చెందే అవకాశం ఎక్కువగా ఉంది. అట్టి ప్రాంతాలతో పా టు మురికి వాడల్లో ముందుగానే మున్సిపల్, వైద్యాధికారులు గుర్తించి ముందస్తు చర్యలు చేపడితే ప్రజలు సీజనల్ వ్యాధులకు గురికాకుండా ఉండే అవకాశం ఉంది. గత సంవత్సరం డెంగీ వ్యాధి భారిన పడి పెద్ద బజార్‌లో ఓ మహిళ మృత్యువాత పడింది. ఇలాంటి సంఘటనలు పు నరావృతం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని, మున్సిపల్, వైద్య సిబ్బంది కలిసి ప్రతీ ఇంటితో పాటు కాలనీలో గల నీటి నిల్వల ను గుర్తించి ముందస్తు చర్యలకు శ్రీకారం చుట్టాలని ప్రజలు వేడుకుంటున్నారు. అలాగే హౌజింగ్ బోర్డ్ కాలనీ, పిప్రి రోడ్‌లో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు కనీస వసతులు కరువయ్యాయి. ఇరుకు గదులలో విద్యార్థులు విద్యనభ్యసిస్తుండగా వ ర్షాలు పడుతున్న సమయంలో విద్యార్థుల దుస్తులు ఆరకపోవడంతో వాటిని ధరిస్తే వివిధ రోగాల భారిన పడే అవకాశం ఉంది. ఇటీవల సాంఘిక సంక్షేమ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు వివిధ రోగాలపై ప్రభుత్వ ఏరియా సుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సీజనల్ వ్యాధులు సంభవించకుం డా ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.



సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి
ప్రమీద, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్



వర్షాకాలంలో సోకే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్త వహించాలి. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో డెంగీ, మలేరియా, చికెన్ గున్యా లాంటి వ్యాధులకు సరైన మందులు అందుబాటులో ఉన్నాయి. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం.



గ్రామ పంచాయతీ కార్యాలయం

పల్లెల్లో మొదలైన రాజకీయ సందడి

● స్థానిక సంస్థలకు సిద్ధమవుతున్న గ్రామస్థులు
● ఎంపీటీసీ స్థానాల కన్నా సర్పంచ్‌కే ఆశావహుల చూపు
● ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు పలు విధాలుగా కృషి

తాడ్వాయి, జూలై 15 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల నగర మోగనుందని సంకేతాలు రావడంతో పల్లెల్లో రాజకీయ సందడి మొదలైంది. త్వరలో రిజర్వేషన్లు కూడా ప్రభుత్వం ప్రకటిస్తుందని తెలియడంతో ఆయా గ్రామాల్లోని గ్రామస్థులను మచ్చిక చేసుకునే పనిలో ఆశావహులు పడ్డారు. వచ్చే నెలలో ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానిక సంస్థల ఎన్నికలు ఈ నెలా ఆఖరున లేదా వచ్చే నెలలో ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం కసరత్తులు ప్రారంభిస్తుంది. ఎన్నికల తేదీలు ప్రకటించినప్పటికీ ఆశావహులు ముందుగానే గ్రామాల్లో పాగా వేసి ఓటర్లను మచ్చిక చేసుకునే పనిలో నిమగ్నమై ఉన్నారు. ఇప్పటి నుంచే ఆశావాహులు పోటీలో ఉంటున్నామని ప్రజలకు సంకేతాలు ఇచ్చి ఎన్నికల తేదీ వచ్చేసరికి తమ కు అనుకూలంగా మార్చుకోవాలని చూస్తున్నారు. ఆశావహులు రిజర్వేషన్లు తమకు వస్తే ఎంత ఖర్చు అయినా వెనుకాడబోమని చెప్పకనే చెబుతున్నారు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేసి అన్ని స్థానాల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని ధీమాతో ఉన్నారు. ఏడాది పాలనలో ప్రభుత్వంపై ప్రజల్లో పెరిగిన వ్యతిరేకతపై స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ కు విజయం దక్కుతుందని ప్రతిపక్షాలు అంచనా వేస్తున్నాయి. ప్రజా వ్యతిరేకత భావాలు తమకు అనుకూలంగా ఉం టాయని బీఆర్ఎస్, బీజేపీలు ఉన్నాయి. శాసనసభ లోక్‌సభ స్థానాల్లో ఓట మి పాలైన బిఆర్ఎస్ స్థానిక సంస్థల ఎన్నికల్లో పట్టు సాధించాలని ధీమాతో ఉంది. పదేళ్ల తర్వాత అధికారం పోయిన బీఆర్ఎస్ ప్రభుత్వం మొదటిసారిగా వస్తున్న ఈ స్థానిక ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటుంది. ఇప్పటికే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కేటీఆర్ జరిపిన పలు సమీక్ష సమావేశాల్లో నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఎక్కువ శాతం సీట్లు తమ అభ్యర్థులనే గెలిపించుకోవాలని సూచించారు. ఇప్పటికే పలుమార్లు టీఆర్ఎస్ నాయకులు జిల్లాల్లో, గ్రామాల్లో, మండలాల్లో ఉన్న నాయకులతో అంతర్గత సమావేశం నిర్వహించి గ్రామాల్లోని ప్రజల నాడిని తెలుసుకోవాలని అంతర్గత దిశ నిర్దేశం చేశారు. టికెట్ల కోసం గ్రామాల్లో అన్ని పార్టీల్లో తీవ్ర పోటీ నెలకొంది. పోటీ చేసే ఆశావహులు ఎంపీటీసీ, సర్పంచ్, జడ్పిటిసి పోటీలకు బీఆర్ఎస్, బీజేపీ కాంగ్రెస్ నుంచి పెద్ద ఎత్తున పోటీ ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముందుగా సర్పంచ్ పోటీలు జరుగుతాయని ఆశావహులు ఎదురు చూస్తున్నారు. ఏది ఏమైనా గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల వేడి మొదలైందని చెప్పుకోవచ్చు.

కేజీబీవీ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

ముప్కాల్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): ముప్కాల్ మండల కేంద్రంలోని నూతన కేజీబీవీ భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నిజామాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ అంకిత్ మంగళవారం కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఆదేశాల మేరకు అడిషనల్ కలెక్టర్ ముప్కాల్ కేజీబీవీ నూతన పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రహరీ నిర్మాణం, రోడ్డు మార్గం, మైనర్ నిర్మాణ పనులను పూర్తి చేసి ఈ విద్యాసంవత్సరంలో విద్యార్థులకు అందుబాటులో తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ముతాజోద్దీన్, ఎంపీడీవో గౌస్ మోహినోద్దిన్, ఎంఈవో రవికుమార్, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ జి. వినోద, ఏఈ మురళి, ఆర్ఐ రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.



ఇసన్నపల్లి గ్రామంలో నిరుపయోగంగా మారిన బస్టాండ్



తిప్పాపూర్ గ్రామంలో నిరుపయోగంగా మారిన బస్టాండ్



తుప్‌దాల్ గ్రామ ముఖచిత్రం

పల్లె వెలుగులేవి?

● జిల్లాలో ఆర్టీసీ బస్సులు రాని గ్రామాలెన్నో!
● బస్సు సౌకర్యం లేక ఆటోలను ఆశ్రయిస్తున్న ప్రయాణికులు
● ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు, రైతులు
● బస్సు సౌకర్యం కల్పించాలని వేడుకోలు

భిక్కనూరు, జూలై 15 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ప్రతీ పల్లెకు ఆర్టీసీ సేవలను అందిస్తామని అధికారులు, ప్రజాప్రతినిధులు హామీలు ఇస్తున్నప్పటికీ ఆచరణలో మాత్రం అది అమలు కావడం లేదు. రాష్ట్రమంతటా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఉచిత బస్సు సౌకర్యం జిల్లాలోని చాలా గ్రామాల ప్రజలకు మాత్రం అందని ద్రాక్షలా మారింది. రోడ్లు, బస్టాండ్‌లు ఇలా అన్ని సౌకర్యాలు ఉన్నా ఆర్టీసీ అధికారులు మాత్రం బస్సు సౌకర్యం కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఎవరు పట్టించుకోకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు ముఖ్యంగా వి ద్యార్థులు, రైతులు ఆటోలను, ఇతర ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తుంది. కొన్ని గ్రామాల్లో ప్రైవేటు వాహనాల సౌకర్యం సైతం లేకపోవడంతో బస్సు సౌకర్యం కోసం ప్రజలు మూడు, నాలుగు కిలోమీటర్లు నడవాల్సి వస్తుంది. అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి రాగా వారు ఇదే అదునుగా బావించి ఎక్కువ డబ్బులను వ సూళ్లు చేస్తూ అందినకాడికి దండుకుంటున్నారని, వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణాలకు ఎంచుకోవడం కారణంగా ప్రమాదాలు సైతం జరుగుతున్నాయని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బస్సు సౌకర్యం కల్పించడంలో నిర్లక్ష్యం ఎందుకు?

మండలంలోని ర్యాగట్లపల్లి, తిప్పాపూర్, ఇసన్నపల్లి, అంతంపల్లి, లక్ష్మీదేవునిపల్లి గ్రామాలకు రోడ్లు బాగానే ఉన్నా, బస్టాండ్ సౌకర్యం ఉన్నా ఆర్టీసీ అధికారులు తమ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించకుండా ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్థం కావడం లేదని ఆయాగ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ర్యాగట్లపల్లి, గుర్జకుంట, రామేశ్వర్‌పల్లి, తిప్పాపూర్ గ్రామాలకు గతంలో బస్సు సౌకర్యం ఉండేదని రానురానూ బస్సు సౌకర్యాన్ని నిలిపివేశారని, ఇదివరకు చాలాసార్లు ఆర్టీసీ అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందజేసిన స్పందించడం లేదని, ఇప్పటికైనా స్పందించి భిక్కనూరు మండలకేంద్రం నుండి రామేశ్వర్‌పల్లి, తిప్పాపూర్, మోటాట్‌పల్లి, ఆరేపల్లి, తలమడ్ల మీదుగా రాజంపేట వరకు, భిక్కనూరు మండల కేంద్రం నుంచి గుర్జకుంట, ర్యాగట్లపల్లి వరకు కానీ లక్ష్మాపూర్ మీదుగా మెదక్ జిల్లా కేంద్రం వరకు గానీ, భిక్కనూరు మండలకేంద్రం నుంచి వయా పెద్దమల్లారెడ్డి చౌరస్తా, పెద్దమల్లారెడ్డి, ఇసన్నపల్లి మీదుగా రామాయంపేట వరకు కనీసం ఉదయం, సాయంత్రం రెండు ట్రిపుల చొప్పున బస్సు సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

బాన్సువాడ డివిజన్ పరిధిలో..

బాన్సువాడ డివిజన్ పరిదిలోని బిచ్కుంద మండలంలోని తుప్‌దాల్, పెద్దతకడపల్లి, చిన్నతకడపల్లి, గ్రామాలతో పలుగ్రామాలకు, జుక్కల్ మండలంలోని పలుగ్రామాలకు, ఎల్లారెడ్డి మండలంలోని పలుగ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేదు. బిచ్కుంద మండలకేంద్రం నుండి దాదాపు ఆరు నుంచి ఎనిమిది కిలోమీటర్ల దూరం ఉన్న తుప్‌దాల్ గ్రామంలో కనీసం ఆటోలు కూడా ఉండవు. ఇంటికి తప్పనిసరిగా ద్విచక్రవాహనం ఉంటుంది. మండలకేంద్రం నుండి దాదాపు 5కి లోమీటర్ల దూరంలో ఉన్న పెద్దతకడపల్లి, చిన్నతకడపల్లి గ్రామాలకు, జుక్కల్ మం డలంలోని పలు గ్రామాలకు సైతం ఇప్పటివరకు బస్సు సౌకర్యం లేదు. ఇప్పటివరకు చాలాసార్లు ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకపోయిందని, బస్సు సౌకర్యం లేక తాము ఇబ్బందులు ఎదుర్కోంటున్నామని, ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మహాలక్ష్మీ పథకానికి తాము అర్హులము కాదా అని బిచ్కుంద, జుక్కల్ మండలాల్లోని ఆయాగ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బస్సు సౌకర్యం లేక ఆటోలను ఆశ్రయిస్తున్న ప్రయాణికులు

ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవడంతో మండలంలోని ఆయాగ్రామాల ప్రజలు ముఖ్యంగా విద్యార్థులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. గత్యంతరం లేకపోవడంతో ఆటోలు, ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ప్రైవేటు వాహనాల్లో ప్రయాణీకులకు పరిమితికి మించి ఎక్కించుకోవడంతో ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. దీంతో పాటుగా చార్జీలు సైతం అధికంగా వసూళ్లు చేస్తున్నారని, మరికొన్ని గ్రామాల్లో బస్సు సౌకర్యం కోసం కనీసం మూడు, నాలుగు కిలోమీటర్లు నడవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై ఒంటరిగా నడిచివెళ్తున్న క్రమంలో చైన్‌స్నాచింగ్‌లు సైతం జరిగి సంఘటనలు ఉన్నాయి.

బస్సు సౌకర్యం కల్పించాలని వేడుకోలు

జిల్లాలోని బస్సు సేవలు లేని గ్రామాలకు ఆర్టీసీ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి బస్సు సౌకర్యం కల్పించాలని ఆయా మండలాల ప్రజలు వేడుకుంటున్నారు. బస్సు సౌకర్యం లేక ఆటోలలో, ప్రైవేటు వాహనాల్లో వెళ్లడం కారణంగా సరైనా సమయానికి పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లలేకపోతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు మార్కెట్‌లకు వెళ్లి కూరగాయలు విక్రయించడానికి ప్రైవేటు వాహనాలను ఆశ్రయించడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, అధికారులు స్పందించి తమ గ్రామానికి కనీసం ప్రతిరోజు ఉదయం, సాయంత్రం రెండు ట్రిపుల చొప్పున బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థులు, రైతులు, ప్రయాణికులు కోరుతున్నారు.

రామాయంపేట వరకు బస్సు సౌకర్యం కల్పించాలి
- తిరుమల స్వామి, ఇసన్నపల్లి భిక్కనూరు మండలం.



తమ గ్రామానికి గతంలో ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉండేది. రానురాను ఈ బస్సు సేవలను నిలిపివేశారు. ప్రతీ రోజు తమ గ్రామం నుంచి భిక్కనూరు మండలకేంద్రానికి గానీ, రామాయంపేటకు గానీ వెళ్లాలంటే కోనాపూర్ వరకు నడవాల్సి వస్తుంది. దీంతో తమ గ్రామస్థులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ట్రిప్పుకు కనీసం 30 నుంచి 40 మంది ప్రయాణికులు ఉంటే బస్సు సౌకర్యం కల్పిస్తాం
- కరుణశ్రీ, కామారెడ్డి డిపో మేనేజర్

ప్రతీ ట్రిప్పుకు కనీసం 30 నుంచి 40మంది ప్రయాణికులు ఉంటే తప్పనిసరిగా బస్సు సౌకర్యం కల్పిస్తాం. అలా తప్పనిసరిగా 30 మంది ప్రయాణికులు బస్సు ఎక్కే విధంగా కామారెడ్డి డిపో పరిదిలోని ఏదైనా రూట్‌కు బస్సు సౌకర్యం కావాలంటే తమ కార్యాలయంలో వినతిపత్రం అందజేయాలి. బస్సు సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకుంటాం.


వన మహోత్సవంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పోచారం

వన మహోత్సవంలో భాగస్వాములు కావాలి

• రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం

నసురుల్లాబాద్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నస్రుల్లాబాద్ మండలంలోని దుర్కి గ్రామ శివారులో గల ఎస్ఆర్ఎన్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, అటవీ శాఖ అధికారులు, విద్యార్థులతో కలిసి కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనాన్ని పెంచి, ఆకుపచ్చని తెలంగాణగా తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సబ్ డీఎఫ్‌వో బీర్కూర్ మండల మార్కెట్ కమిటీ అధ్యక్షుడు దుర్గం శ్యామల శ్రీనివాస్, ఎస్ఆర్ఎన్‌కే కాలేజ్ ప్రిన్సిపాల్, నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్, బాన్సువాడ పట్టణ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఎస్ఆర్ఎన్‌కే కాలేజ్, నర్సింగ్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

గురుకులంలో బ్యాక్‌లాగ్ ప్రవేశ పరీక్ష

మద్నూర్, జూలై 15 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో మద్నూర్ గురుకుల విద్యాలయంలో మంగళవారం 6, 7, 8 తరగతులకు సంబంధించిన బ్యాక్‌లాగ్ ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షలను ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కన్వీనర్ నీరడి గంగాశంకర్ ఆధ్వర్యంలో జరిగింది. 128 మంది విద్యార్థులు దరఖాస్తులు చేసుకోగా 122 మంది ప్రవేశ పరీక్ష రాసినట్లు ఆయన తెలిపారు. త్వరలోనే విద్యార్థులు ఉత్తీర్ణత ప్రకటిస్తామని వెల్లడించారు. ఉత్తీర్ణత ప్రకటించిన తరువాత పాసైన విద్యార్థులకు గురుకులంలో తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

రైతులకు ప్రత్యేక గుర్తింపు నెంబరు ఉండాల్సిందే..

నిజాంసాగర్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అందించే రైతు పథకాలకు ప్రత్యేక గుర్తింపు నెంబర్ ఖచ్చితంగా ఉండాల్సిందేనని వ్యవసాయ విస్తీర్ణ అధికారి సాగర్ తెలిపారు. మంగళవారం మండలంలోని వడ్డేపల్లి గ్రామ రైతు వేదికల్లో రైతులకు సమావేశం నిర్వహించారు. రైతు నమోదు చేయించుకున్న కేంద్ర ప్రభుత్వ పథకాలకు అర్హత ఉంటుందని ప్రతీ రైతు ప్రత్యేక నెంబర్ పొందుటకు ఆ రైతు వివరాలు నమోదు చేయించుకోవాలని ఆయన అన్నారు. రైతు నమోదుకు ఆధార్ కార్డు లింక్ ఉన్న ఫోన్ నెంబర్ పట్టాదార్ పాస్‌బుక్ తీసుకొని వచ్చి సంబంధిత అధికారుల వద్ద నమోదు చేయించుకోవాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో రైతులు ఉన్నారు.


భిక్కనూరులో వన భోజనాలు నిర్వహిస్తున్న దృశ్యం

ఆర్యవైశ్యులు అన్నిరంగాల్లో ముందుండాలి

• ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పురాం రాజమౌళి

భిక్కనూరు, జూలై 15(ఆంధ్రజ్యోతి): ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో ముందుండాలని ఆర్యవైశ్య సంఘం భిక్కనూరు అధ్యక్షుడు పురాం రాజమౌళి అన్నారు. మంగళవారం భిక్కనూరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పెద్దమల్లారెడ్డి చౌరస్తా వద్ద గల హనుమాన్ ఆలయంలో పెద్దఎత్తున వన భోజనాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు ఆలయంలో స్వామి వారిని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మహిళలు బతుకమ్మతో పాటుగా ప్రత్యేకంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి రోజంతా ఆనందంగా గడిపారు. ఈ మేరకు మధ్యాహ్నం ఆర్యవైశ్యులు వన భోజనాల సందర్భంగా సహపంక్తి భోజనాలు చేశారు. చిన్నారుల ఆట పాటలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, మహిళలు, పెద్దఎత్తున పాల్గొన్నారు.

అలయ్ బలయ్ కరపత్రాల ఆవిష్కరణ

దోమకొండ, జూలై 15(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఈ నెల 27న నిర్వహించ తలపెట్టిన భారత రాజ్యాంగ పరిరక్షణ బహుజన అలయ్ బలయ్ కార్యక్రమ కరపత్రాలను దోమకొండ మండల కేంద్రంలో మంగళవారం మాజీ జడ్పీటీసీ తిరుమల్‌గౌడ్, మాజీ సర్పంచ్ ఐరేని నర్సయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బొంద రాజ్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్రబోయిన స్వామి, నిమ్మ శంకర్, సీతారాం, అంబేద్కర్ సంఘం ప్రతినిధులు బాల్‌రాజు, గ్యార చంద్రం, పరకాల రవి, రొడ్డ రాజు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు షూ పంపిణీ

సదాశివనగర్, జూలై 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని దగ్గి పాఠశాల విద్యార్థులకు టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చింతల లింగం షూ పంపిణీ చేశారు. పది సంవత్సరాల అనంతరం సదాశివనగర్ మండలంలోని దగ్గి ప్రాథమిక పాఠశాల పునఃప్రారంభమైన సందర్భంగా విద్యార్థులకు షూ అందజేస్తామని ఇచ్చిన మాట ప్రకారం విద్యార్థులకు మంగళవారం షూ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కల్చరల్ కాంప్లెక్స్ హెచ్ఎం విష్ణువర్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయురాలు సంధ్య, ఎస్సీ, ఎస్టీ సంఘం బాధ్యులు లింగం, సీఆర్పీ నందురావు, మాజీ ఎంపీటీసీ ప్రభాకర్, పూర్వవిద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో బీజేపీ నాయకులు ఎవరూ చేరలేదు

• బీజేవైఎం జిల్లా కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి

భిక్కనూరు, జూలై 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన 10 మంది బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారని కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని బీజేవైఎం జిల్లా కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ బీజేపీకి చెందిన ఒక్కరూ కూడా కాంగ్రెస్‌లో చేరలేదని, బీజేపీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే బీజేపీపై కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, కాంగ్రెస్ నాయకులు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను ఆపివేస్తామని కాంగ్రెస్‌లో చేరాలని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు నర్సారెడ్డి, బస్వారెడ్డి, కొండ సాయిలు, మల్లేష్‌రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

లింగంపేట, జులై 15 (ఆంధ్రజ్యోతి) : పాఠశాలల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎంఈవో శౌకత్‌అలీ సూచించారు. ఆయన మంగళవారం లింగంపేట మండలంలోని శెట్పల్లి సంగారెడ్డి, పర్మల్ల, లొకంల్‌పల్లి పాఠశాలలను తనిఖీ చేశారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా ఉండేందుకు పాఠశాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం వండాలన్నారు. యూడైస్ ప్లేస్‌లో విద్యార్థుల వివరాలను నమోదు చేయాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఫణికుమార్, రాజు ఉమామహేశ్వరి ఉపాధ్యాయులు ఉన్నారు.

చలో హైదరాబాద్‌కు తరలిన బీఆర్ఎస్ బీసీ నాయకులు


భిక్కనూరు నుంచి హైదరాబాద్‌కు వెళుతున్న బీఆర్ఎస్ నాయకులు

భిక్కనూరు, జూలై 15(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీపీఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఛలో హైదరాబాద్ బీసీల మహాధర్నా కార్యక్రమానికి భిక్కనూరు మండలానికి చెందిన బీఆర్ఎస్ బీసీ నాయకులు ప్రత్యేక వాహనాల్లో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మాజీ వైస్ఎంపీపీ గుడిసె యాదగిరి, మాజీ సర్పంచ్ తునికి వేణు మాట్లాడుతూ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంచంద్రం, భానుచందర్, వై అరుణ్‌కుమార్, అత్తెల్లి శ్రీనివాస్, ప్రభాకర్, కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.

నిజాంసాగర్: బీఆర్ఎస్ పార్టీ 42 శాతం బీసీ రిజర్వేషన్లపై తలపెట్టిన ధర్నాకు మంగళవారం నిజాంసాగర్ మండల బీసీ నాయకులు తరలివెళ్లారు. హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద తలపెట్టిన ధర్నాలలో 42 శాతం బీసీ రిజర్వేషన్లపై టీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు బీసీ నాయకులకు అవగాహన కల్పించారు. 42 బీసీ రిజర్వేషన్ తదితర అంశాలపై చర్చ కొనసాగుతుంది. ఈ ధర్నాలో జుక్కల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే హనుమాన్ షిండేతో పాటు మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్‌లు, ఏఎంసీ ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

గాంధారి: మండలం నుంచి హలో బీసీ-ఛలో హైదరాబాద్ అనే కార్యక్రమానికి మంగళవారం బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బీసీలకు చట్టబద్ధత 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలని అన్నారు. ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆదేశాల మేరకు భారీగా హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి తరలివెళ్తున్నామని తెలిపారు.

లింగంపేట: కేటీఆర్ పిలుపు మేరకు బీఆర్ఎస్ పార్టీ 42 శాతం బీసీ రిజర్వేషన్లపై తలపెట్టిన ధర్నాకు మంగళవారం లింగంపేట మండల బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద తలపెట్టిన ధర్నాలలో 42 శాతం బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధుల వివిధ గ్రామాల నుంచి తరలివెళ్లారు. 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్నాకు వెళ్లిన వారిలో గన్ను నాయక్, ముదాం సాయిలు, సాయిరాం కాముని శ్రీనులతో పాటు నాయకులు ఉన్నారు.

కామారెడ్డి టౌన్: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాకే ఎన్నికలకు వెళ్లాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజిబొద్దీన్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద బీసీ ప్రజాప్రతినిధుల ఫోరమ్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి జిల్లా బీఆర్ఎస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో చట్టబద్ధంగా 42శాతం బీసీ రిజర్వేషన్లను కేటాయించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

సదాశివనగర్: బీసీ డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ ఇవ్వాలని బీసీ రాష్ట్ర నాయకుడు మర్కంటి బుచ్చయ్య అన్నారు. మంగళవారం హైదారాబాద్‌లో నిర్వహించిన బీసీ మహాధర్నాకు సదాశివనగర్ మండలం నుండి నాయకులు భారీగా తరలివెళ్లినట్లు తెలిపారు. బీసీ జనాభా ప్రాతిపదకన అన్నిట్లో రిజర్వేషన్లు కల్పించే వరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని నిదీస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గడిల భాస్కర్, గైని రమేష్, కమిలి నర్సింలు, కపిల్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.


కామారెడ్డి నుంచి బయలుదేరుతున్న నాయకులు

పెద్దపులి కోసం కొనసాగుతున్న అన్వేషణ

(5వ పేజీ తరువాయి)

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కొమురంభీం, మంచిర్యాల అటవీ ప్రాంతాల్లో పెద్దపులులు హల్‌చల్ చేసిన విషయం తెలిసిందే. కొమురంభీంలో ఓ మహిళపై పెద్దపులి దాడిచేసి చంపిన సంఘటనలు ఉన్నాయి. మంచిర్యాలలోనూ అటవీ ప్రాంతంలో కొందరు కరెంట్‌షాక్ పెట్టి పెద్దపులిని హతమార్చిన ఘటనలు కూడా ఉన్నాయి. అయితే ఆ ప్రాంతం నుంచే జగిత్యాల మీదుగా నిజామాబాద్, కామారెడ్డి జిల్లా అటవీ ప్రాంతాల్లోకి పెద్దపులి ప్రవేశించి ఉండవచ్చని భావిస్తున్నారు. అయితే పెద్దపులులు సంచరిస్తున్న నేపథ్యంలో కొమురంభీం నుంచి జగిత్యాల మీదుగా టైగర్ ట్రేజర్ ప్రత్యేక బృందం గాలింపు చర్యలు చేపడుతూ వస్తోంది. మంగళవారం ఈ బృందం నిజామాబాద్ జిల్లా సిరికొండ అటవీ ప్రాంతం మీదుగా కామారెడ్డిలోని రామారెడ్డి, మాచారెడ్డి అటవీ ప్రాంతంలోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా పెద్దపులి ఏఏ ప్రాంతాల నుంచి వెళ్లిందో ఆ ప్రాంతాల మీదుగా ఈ బృందం అన్వేషణ కొనసాగిస్తుంది. ఆ పెద్దపులి పంజాలను రామారెడ్డి అటవీ ప్రాంతంలోను టైగర్ ట్రేజర్ టీం గుర్తించింది. రామారెడ్డి స్కూల్ తండా అటవీ ప్రాంతం నుంచి ఎక్కడెక్కడ వెళ్లింది ఆ ప్రాంతాల గుండా ఈ బృందం గాలింపు చర్యలు చేపడుతుంది.

ఆవు కళేబరంపై గడ్డిమందు చల్లిన నలుగురి రిమాండ్

మాచారెడ్డి : మాచారెడ్డి రేంజ్ పరిధిలోని మాచారెడ్డి మండలంలోని ఎల్లంపేట గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో ఆవుపై పులి దాడి చేసి ఆవును తినేసింది. రామారెడ్డి మండలం స్కూల్ తండాకు చెందిన బుక్యా మహిపాల్ అనే రైతు ఆవును పెద్దపులి తినడంతో ఈ విషయాన్ని ఈ నెల 12న అటవీశాఖ అధికారులకు తెలియజేశారు. దీంతో అటవీశాఖ అధికారులు ఈ నెల 13న పెద్దపులి జాడ కోసం ఆవు తిన్న ప్రదేశానికి వెళ్లి చూడగా ఆవు కళేబరంపై ఈగలు వాలడంతో అనుమానం వచ్చిన అటవీశాఖ అధికారులు వైద్య పరీక్షలు చేయించగా ఆవు కళేబరంపై క్రిమి సంహారక మందు చల్లినట్లు నిర్ధారణ అయ్యింది. దీంతో స్కూల్ తండాకు చెందిన మహిపాల్, సలావత్ గోపాల్, గంగావతి కన్నెరం, ఫిబావత్ సంజీవ్‌ను అదుపులోకి తీసుకుని విచారణ చేశారు. ఆవు కళేబరంపై గడ్డిమందు చల్లినట్లు ఒప్పుకోవడంతో నలుగురిని మంగళవారం రిమాండ్ చేశారు. పెద్దపులి అటవీప్రాంతంలో సంచరించి ఆవును చంపి తినడంతో తట్టుకోలేని మహిపాల్ పెద్దపులిని ఎలాగైనా చంపాలని ఆవు కళేబరంపై గడ్డిమందు చల్లాడని నిర్ధారణ చేశారు. ఆ కళేబరం తినడానికి పెద్దపులి మళ్లీ వచ్చిందా ఆ విష ప్రయోగం చేసిన ఆవును పెద్దపులి తిని చనిపోయిందా లేదా మన జిల్లా పరిహద్దు దాటి వేరే జిల్లా అడవిలోకి వెళ్లిపోయిందా అనే కోణంలో చర్యలు చేపట్టారు. అటవీ ప్రాంతంలో ఆరు ట్రాక్ కెమెరాలు, ఒక డ్రోన్ కెమెరాను ఏర్పాటు చేశారు. పెద్దపులి కోసం నాలుగు రోజులుగా గాలిస్తున్నా ఆచూకీ లభించపోవడంతో అటవీశాఖ అధికారులు తలపట్టుకుంటున్నారు. సిరికొండ, మాచారెడ్డి, రామారెడ్డి మండలాల్లోని చాలా గ్రామాల ప్రజలు పెద్దపులి సంచారంతో భయాందోళనకు గురవుతున్నారు. పెద్దపులి ఎక్కడ ఉంది ఏ క్షణాన ఏమవుతుందోనని పులి జాడ తెలియడం కానీ వేరే జిల్లాకు వెళ్లిందా అని కానీ అటవీశాఖ అధికారులు త్వరగా చెప్పాలని వారు కోరుతున్నారు.


బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్

బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే

రామారెడ్డి, జూలై 15 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రానికి పది కిలోమీటర్ల దూరంలో ఉన్న రామారెడ్డి మండల కేంద్రంలో మంగళవారం ఇటీవల మరణించిన బాధిత కుటుంబాలను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పరామర్శించారు. మండల కేంద్రానికి ఇటీవల మరణించిన రాజనస్సు, అక్కాకుల గౌరయ్య కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. బాధ్యత కుటుంబాలను ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మెన్ అమ్ముల పశుపతి, మండల కాంగ్రెస్ నాయకులు గొల్లపల్లి లక్ష్మాగౌడ్, ప్రవీణ్ గౌడ్, బండి ప్రవీణ్, అంబాయి దాసు, నర్సింలు, రవిందర్ గౌడ్, ఎఎంసి డైరెక్టర్ ఎండి సలీం, రంగు రవీందర్ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల రక్షణ కోసం ఏకం కావాలి

బాన్సువాడ టౌన్, జూలై 15 (ఆంధ్రజ్యోతి) : కార్మికుల హక్కుల రక్షణ కోసం ఏకం కావాలని , కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానిలను తిప్పి కొట్టాలని సీఐటీయూ నాయకులు కార్మికులకు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్రం కేవలం కార్పోరేట్ సంస్థల కోసమే పనిచేస్తోందని , కార్మికుల చట్టాలను కాలరాయాలని చూస్తోందని మండిపడ్డారు. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో లేబర్ కోడ్లను కార్పోరేట్ సంస్థల కోసమే అమలు చేస్తోందన్నారు. కార్మికులంతా ఐక్యత చాటి ప్రభుత్వానికి గుణపాఠం నేర్పాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్‌గౌడ్, ఖలీల్, రవీందర్, మహాదేవి, మహేందర్ , వేణు, లావణ్య, రాజు తదితరులున్నారు.

అక్రమంగా మొరం తరలిస్తున్న వాహనాల సీజ్

లింగంపేట, జులై 15 (ఆంధ్రజ్యోతి) : లింగంపేట మండలంలోని బాణాపూర్‌లో అక్రమంగా మొరం తరలిస్తున్న జేసీబీ, రెండు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఎస్సై ప్రదీప్‌కుమార్ తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా బాణాపూర్ శివారులోని దండ్ల గుట్ట వద్ద అక్రమంగా మొరం తవ్వుతున్నారని పక్కా సమాచారంతో సిబ్బం దితో వెళ్లగా అక్కడ జేసీబీ, రెండు ట్రాక్టర్లతో అక్రమంగా మొరం తరలిస్తున్నారు వారిని విచారించి వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మొరం తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

మద్నూర్: మండలంలోని మేనూరు గ్రామ గుట్ట నుండి ఎలాంటి అనుమతులు లేకుండా డోంగ్లి వస్తున్న మూడు ట్రాక్టర్లను డోంగ్లి రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయిబాబా పట్టుకొని తహసీల్దార్ కార్యాలయంలో ఉంచడం జరిగిందని తెలిపారు. డోంగ్లి చుట్టుపక్కల ఉన్నటువంటి గుట్టలు రోజురోజుకు తరిగిపోతు ఉండటంతో సబ్ కలెక్టర్ ఆదేశం మేరకు అక్రమంగా మొరం తరలిస్తున్న ట్రాక్టర్ల పై నిఘా పెట్టి మంగళవారం సాయంత్రం పట్టుకున్నట్లు వెల్లడించారు.

సమర్థ సద్గురు మహరాజ్‌ను దర్శించుకున్న గ్రామస్థులు

బాన్సువాడ రూరల్, జూలై 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని దేశాయిపేట్ గ్రామ మాజీ సర్పంచ్ శ్రావణ్ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామం నుండి దుబ్బాక సమర్థ సద్గురు మహారాజ్ దర్శనానికి 200 మంది గ్రామస్థులను తీసుకెళ్లి దర్శనం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమర్థ సద్గురు మహారాజ్‌ను దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

రహదారి ప్రమాదాల నివారణకు కృషి

పెద్ద కొడప్‌గల్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): నియోజక వర్గం గుండా సాగుతున్న 161వ జాతీయ రహదారిపై ప్రమాదాలు జరగకుండ కృషి చేస్తానని బిచ్కుంద సిఐ రవీందర్ తెలిపారు. మంగళవారం పెద్ద కొడప్‌గల్ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. సిఐ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం పెద్ద కొడప్‌గల్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతు బిచ్కుంద సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల కోసం కృషి చేయడంతో పాటు రహదారి ప్రమాదాలు జరగకుండ ప్రయత్నిస్తానని తెలిపారు. పోలీస్‌లో రికార్డులు తనిఖీ చేసి సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అరుణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

తండాలో పాఠశాల ఏర్పాటు కోసం ఉన్నతాధికారులకు నివేదిస్తాం

పెద్ద కొడప్‌గల్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాంరావ్ తాండలో ప్రాథమిక పాఠశాల ఏర్పాటు కోసం ఉన్నతాధికారులకు నివేదిస్తానని మండల విద్యాధికారి ప్రవీణ్ తెలిపారు. మంగళవారం తాండను సందర్శించిన ఎంఈవో తాండవాసులతో ముచ్చటించారు. తాండలో పాఠశాల లేక ఇబ్బందులు ఎదురౌతున్నాయని తాండ వాసులు గతంలో ప్రజావాణిలో పిర్యాదు చేశారు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాండకు చేరుకున్న ఎంఈవో తాండాలో విద్యార్థుల సంఖ్యను పరిశీలించారు. 0 నుండి 5 సంవత్సరాల లోపు విద్యార్థులు, 6 సంవత్సరాలకు పైబడిన చిన్నారుల వివరాలు సేకరించారు. తాండాలో మొత్తం 38 చిన్నారులు ఉండగా వారిలో 0 నుండి 5 సంవత్సరాల లోపు 14 మంది, 6 నుండి 14 సంవత్సరాల లోపు 24 మంది చిన్నారులు ఉన్నారన్నారు. ఈ విషయం జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకవెళ్లి పాఠశాల ఏర్పాటు కోసం నివేదిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మార్చురీ గదిని మార్చాలని వినతి

బాన్సువాడ టౌన్, జూలై 15 (ఆంధ్రజ్యోతి) : బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి మార్చురీ గదిని బాలికల వసతి గృహానికి దూరంగా నిర్మించాలని మంగళవారం బీజేపీ నాయకులు ఆర్ఎంవో సుజాతకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణాధ్యక్షుడు కోనాల గంగారెడ్డి మాట్లాడుతూ మార్చురీ గది వల్ల విద్యార్థులు భయాందోళనకు గురవుతారని, మార్చురీ గదిని వేరే చోటకి మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి శంకర్‌గౌడ్ , చిదుర సాయిలు , చిరంజీవి , మహేశ్ , శివశంకర్ తదితరులున్నారు.

సమన్వయంతోనే అభివృద్ధి పథం

(5వ పేజీ తరువాయి)

మంత్రి సీతక్క అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర మందులు, పాముకాటు, కుక్కకాటు మందులు అందుబాటులో ఉంచాలని అన్నారు. మండలాన్ని నాలుగైదు క్లస్టర్‌లుగా విభజించి సేవలు అందించాలని తెలిపారు. ఎల్లారెడ్డి ఆసుపత్రిలో గైనకాలజిస్టులు రావడం లేదని ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు తెలుపడంతో వైద్య, ఆరోగ్యశాఖ మంత్రితో మాట్లాడి ఇతర ప్రాంతాల నుంచి గైనకాలజిస్టులను కేటాయిస్తామని తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా ఏ ఒక్క గ్రామంలో కూడా సమస్య రాకుండా నీటిని అందరికి అందేలా చూడాలని తెలిపారు. పంచాయతీ రాజ్, ఇంజనీరింగ్ శాఖల ద్వారా మంజూరై టెండర్ స్థాయిలో ఉన్న రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ఇందిరా మహిళ శక్తి భవనం నవంబరులో ప్రారంభించేలా పని చేయాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. కామారెడ్డి జిల్లాలో 290 కి.మీల మేర 97 గ్రామీణ రోడ్లు వేసేందుకు ప్రభుత్వం గుర్తించిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించేందుకు సిద్ధమైందని ఇందుకోసం ఆర్డినెన్స్‌ను సైతం తీసుకువచ్చామని మంత్రి తెలిపారు. అయితే ప్రతిపక్షానికి చెందిన కొందరు కుట్రలు పన్నుతున్నారంటూ మంత్రి ఆరోపించారు.

ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు వచ్చేలా చూడాలి

ప్రభుత్వ సలహాదారు ఎమ్మెల్యే, పోచారం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పేదవారికి సంబంధించిన అంశమని వెనువెంటే బిల్లులు మంజూరు అయ్యేలా చూడాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు వెళ్లే ఇసుక ట్రాక్టర్లను ఆపవద్దని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ అన్నారు. కామారెడ్డి పట్టణ కేంద్రంతో పాటు ఎల్లారెడ్డి, బాన్సువాడ పట్టణ కేంద్రాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఎంపీ సురేష్‌షెట్కార్ అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ట్యాంక్‌ల శుభ్రతపై నిర్లక్ష్యం కనిపిస్తుందని అధికారుల్లో సమన్వయం కొరవడిందని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు తెలిపారు. పంచాయతీ సెక్రెటరీలు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని, లాంగ్ స్టాడింగ్ వాళ్లను బదిలీ చేయాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అన్నారు.

కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు

● భిక్కనూరు వద్ద మంత్రికి స్వాగతం పలికిన షబ్బీర్‌అలీ


మంత్రికి స్వాగతం పలుకుతున్న షబ్బీర్‌అలీ

భిక్కనూరు: రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పుల కుప్పగా మార్చారని, రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమంతో పాటుగా కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీలు కడుతూ అన్నింటిని బ్యాలెన్స్ చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ముందుకు సాగుతున్నామని పంచాయతీరాజ్ శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా మొదటిసారి కామారెడ్డికి వచ్చిన సందర్భంగా జిల్లా ముఖ్యద్వారం భిక్కనూరు శివా రులో మంత్రికి ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీ, కాంగ్రెస్ పార్టీ యువ జన విభాగం జిల్లా అధ్యక్షుడు ఇలియాస్ ఘనస్వాగతం పలికి సన్మా నించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మట్లాడుతూ కోర్టు ఆదేశాల మేరకు త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, వీలైనంత తొందరలో స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్లకు రాష్ట్రవ్యాప్తంగా చాలా డిమాండ్ ఉందని నిరంతర ప్రక్రియ అని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇసుక ఉచితంగా అందజేస్తామన్నారు.

జర్నలిస్టులకు ఇళ్ల మంజూరుకు కృషి చేస్తా..


భిక్కనూరు మండలానికి చెందిన జర్నలిస్టులు మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసి తమకు ఇళ్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జర్నలిస్టులకు ఇళ్లు మంజూరు చేసేలా తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.


మహిళా సంఘాలకు చెక్కును అందిస్తున్న మంత్రి, ప్రభుత్వ సలహాదారు

మహిళలను కోటీశ్వరులను..

(5వ పేజీ తరువాయి)

రుణాలను గత సంవత్సరం ఇచ్చామని, వందరూపాయల నుంచి కోట్ల రూపాయలు సంపాదించే స్థాయికి రాష్ట్రంలోని ఐకేపీ మహిళ సంఘాలు అభివృద్ధి చెందాయని తెలిపారు. అనంతరం షబ్బీర్‌అలీ మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం వేల కోట్లు బ్యాంక్ లింకేజీ రుణాలను అందిస్తుందని తెలిపారు. అర్హులైన వారికి వారం రోజుల్లో రేషన్‌కార్డులను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి, సెర్ప్ సీఈవో నగేష్, డీఆర్‌డీఓ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.


ముత్యంపేటలో బోనాల ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

ఎల్లమ్మకు బోనాల సమర్పణ

దోమకొండ, జూలై 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని ముత్యంపేట గ్రామంలో రేణుకా దేవి ఎల్లమ్మ, పెద్దమ్మ అమ్మవారికి మంగళవారం ముత్యంపేట కల్లుమాముల సిండికేట్ ఆధ్వర్యంలో బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని కోరుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాగౌడ్, లక్ష్మీనారాయణగౌడ్, ఎంపీ సిద్దాగౌడ్, సీహెచ్ కుమార్‌గౌడ్, నీలంగౌడ్, నర్సాగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.




చికెన్ ధరలు

రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	120	140	170
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190